www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 18 అక్టోబర్ 2025

సంగారెడ్డి సంచిక :51 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రూ. 200 కోట్లతో అమరావతిలో 4 స్టార్ దసపల్లా హెూటల్

అమరావతిలో అభివృద్ధి దూసు కుపోతోంది. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర రాజధానిలో పెట్టుబడులు పెట్టాలని వివిధ కంపెనీలను ఆహ్వానించారు. ఈ మేరకు పలు సంస్థలు ఇప్పటికే పెట్టుబడులు పెట్టా యి. తాజాగా రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు హెూటల్ దసపల్లా గ్రూపు ముందుకు వచ్చింది. రూ. 200 కోట్లతో 4 స్టార్ హెూటల్ నిర్మించాలని దసపల్లా అమరావతి హెూటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్ణయిచింది. ఈ మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ఇందుకు సానుకూలంగా స్పందన రావడంతో హెూటల్ నిర్మాణం చేపట్టేందుకు రెడీ అయింది.



## డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలు.. సుప్రీం ఆందోళన

- దేశంలో ఈ డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి
- సుమోటోగా తీసుకున్న ఓ కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సీబీఐలకు వారి స్పందన తెలపాలి



## గాంధీనే విడిచి పెట్టలేదు, నేనెంత

- ఆర్ఎస్ఎస్‌పై నిప్పులు చెరిగిన ప్రియాంక్ ఖర్గే
- జన సమీకరణల పేరుతో సమాజాన్ని విషపూరితం చేస్తున్నారు
- మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి ప్రముఖులకు ఎదురైన చారిత్రక చేదు అనుభవాలే



## పాక్-అఫ్గాన్ ఘర్షణలు.. ట్రెండింగ్‌లో '93000'

- భారత్‌కు సంబంధం ఏంటి?
- "అప్పుడు భారత్ ఎదుట.. ఇప్పుడు అఫ్గాన్ ముందు
- 'టీమ్ 93000' విషయంలో అప్పుడూ ఇప్పుడూ ఏమీ మారలేదు
- భారత్ సైన్యం పాక్‌ను ఓడించడంతో బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారితీసింది

# నర్సరీ స్కూళ్లపై దృష్టి



- ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి
- దాతలు, కార్పొరేట్ల తోడ్పాటు తీసుకోవాలి
- విద్యాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మౌలిక వసతుల కల్పనలో ఇదే సరైన మార్గమని వెల్లడి
- విదేశాల్లోని మెరుగైన విధానాలను అనుసరించాలని సూచన
- 'ఔటర్' పరిధిలో సౌకర్యాలు లేని స్కూళ్లన్నీ ప్రభుత్వ స్థలాల్లోకి మార్చాలని ఆదేశం
- నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు పైలట్ ప్రాజెక్టుగా కొత్త స్కూళ్ల నిర్మాణం

హైదరాబాద్

రాష్ట్రంలో పేదలకు మెరుగైన విద్య అందించాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు వీలుగా సరికొత్త మార్గాలను అన్వేషించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని.. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వాటిని తీర్చిదిద్దాలని సూచించారు. ఇందులో భాగంగా స్కూళ్ల అభివృద్ధికి నిధులిచ్చే దాతలు, పూర్వ విద్యార్థుల తోడ్పాటు తీసుకోవాలని కోరారు. మౌలిక వసతుల కల్పనలో ఇది సరైన మార్గమని పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు తొలి దశలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో ఆట స్థలాలు, అవసరమైనన్ని తరగతి గదులతోపాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. స్థలం సమస్య వల్ల సౌకర్యాలలేమి ఎదుర్కొంటున్న పాఠశాలలను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లోకి తరలించాలని ఆదేశించారు. విదేశాల్లో విద్యా వ్యవస్థల పరిశీలనకు టీచర్లను పంపే ప్రక్రియను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఇతర దేశాల్లోని మెరుగైన విధానాలను అనుసరించాలని సూచించారు. విద్యాశాఖలో తీసుకొస్తున్న సంస్కరణలు, జరుగుతున్న కృషిని అధికారులు సీఎంకు వివరించారు. అయితే నిధుల కొరత అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలకు బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించినప్పటికీ ఇంతవరకు నిధులు మంజూ రు కాలేదని.. - మిగతా3లో



## ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?

- ఈ నెల 9 న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు జారీ
- నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు
- బీసీ రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం

హైదరాబాద్

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు విచారణ జరిపింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ చర్చించి చెప్పాలని హైకో ర్టు పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు కాగా.. స్థానిక సంస్థల ఎన్నికలకు రీ నోటిఫికేషన్ - మిగతా3లో



## ఏం సాధించారని విజయోత్సవాలు!

- కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు సూటి ప్రశ్న
- ఈ 23 నెలల పాలనలో ఏం సాధించారు అని విజయోత్సవాలు జరుపుతారు
- కమిషన్ల కోసం క్యాబినెట్‌లో గల్లాలు పట్టుకొని కొట్టుకున్నందుకా?
- మంత్రుల మధ్య తగాదాలు జరుగుతున్నందుకా?
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కింది.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## బంద్‌కు ప్రధాన కారణం బీజేపీనే



- డిప్యూటీ సీఎం భట్టి
- తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించాం
- సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినం
- ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశాం
- బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు

ఖమ్మం

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణ లో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచా రంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపిం చారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని మండిపడ్డారు భట్టి. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు - మిగతా3లో

## ప్రజల్లోకి కవిత...

- అక్టోబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'
- ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా రాష్ట్రవ్యాప్త పర్యటన
- ఆరు హామీల అమలు, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రధానంగా దృష్టి
- నిరుద్యోగులు, రైతులు, మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యం



హైదరాబాద్

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ హామీల అమలుపై దృష్టి సారించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర' చేపట్టనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ యాత్ర ప్రారంభం కానున్నట్లు జాగృతి నాయకులు అధికారికంగా వెల్లడించారు. ఈ యాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించేందుకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా జాగృతి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్, నరేష్, అర్చన సేమపతి - మిగతా3లో

# సలాం జనగాం" పుస్తకావిష్కరణ సభకు కలెక్టర్ కు ఆహ్వానం పలికిన జరసం

**సామాన్యుడి అస్త్రం జనగామ :** ప్రజావాగ్గేయకారులు సాంబరాజు యాదగిరి రచించిన "సలాం జనగాం"(జిల్లా చారిత్రిక పరిమళం) పుస్తకావిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా రావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషాను జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వానించారు. చాళుక్యుల కాలం నుండి జనగామ జిల్లా సాధన వరకు వెయ్యేండ్ల చరిత్ర మూడు సంవత్సరాలు క్షేత్రస్థాయిలో పరిశోధన చేసి సేకరించిన విషయాన్ని ముద్రించిన సలాం జనగాం పుస్తక రచయిత సాంబరాజు అభినందనీయులని కలెక్టర్ అన్నారు. నవంబర్ 8న జరిగే పుస్తకావిష్కరణకు హాజరౌతానని కలెక్టర్ తెలిపారు. జరసం కృషిని కూడా ప్రశంసించారు జనగామ రచయితల సంఘం 15 సంవత్సరాల సందర్భంగా ఆవిష్కరించిన సాగుబాటు కవిత్వ సంకలనం, నక్క సురేష్ రచించిన జ్ఞానపుష్పం కవిత్వం పుస్తకాన్ని కూడా కలక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రచయిత సాంబరాజు యాదగిరి, పిట్టల కుమార్, జి.కృష్ణ, నక్క సురేష్, అయిలా సోమనర్సింహచారి తదితరులు పాల్గొన్నారు



# ఎస్ టి పి పి ప్లాంట్ నీ సందర్శించిన సింగరేణి జిఎం సెక్యూరిటీ

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** శుక్రవారం రోజున సింగరేణి జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ సింగరేణి జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి జిఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు స్వాగతం పలికారు. ఈ సందర్శనలో భాగంగా జిఎం (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ ప్లాంట్ లోపల ఉన్న సెక్యూరిటీ పోస్టులను తనిఖీ చేయడం జరిగింది. అలాగే మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతాన్ని ఏరియా స్టోర్స్ ను తనిఖీ చేసి సీసీ కెమెరాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్లాంటులో నిఘా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సూచనలను ఇచ్చారు. సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో భాధ్యతగా ఉండాలన్నారు. భద్రతా పరంగా ఏమైనా సమస్యలు ఉంటె పై అధికారులకి తెలియజేయలన్నారు. మూడో యూనిట్ కి సంబంధించిన గ్రౌండ్ పనులు జరుగుతున్నాయనీ, వాటికి సంబంధించిన సామాగ్రి లోడింగ్, అన్లోడింగ్ వంటివి సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మరికొన్ని సెక్యూరిటీ పోస్టులను అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ టి పి పి ఎం నరసింహారావు , ఏజీఎం(పిసిఎస్) ఎం) మదన్మోహన్ అసిస్టెంట్ కమాన్డంట్ సుధేష్ జఖాహర్ , ఎస్వో టు ఈడి కే వెంకటయ్య సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ ఠాకూర్ మోహన్ సింగ్ సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.




# సింగరేణిలో లాభాల బోనస్ అంటే త్యాగాల బోనస్

**- 40 రోజులు నిరవధిక సమ్మెతో సాధించిన దీపావళి లాభాల బోనస్.**

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** ఉమ్మడి ఖమ్మం జిల్లా తొలి పార్లమెంటు సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ టి.బి.విఠల్ రావు, ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమరయ్య ల ఆధ్వర్యంలో ఆనాడు సింగరేణి వ్యాప్తంగా సమ్మె నిర్వహించి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించిన నాటి ఖమ్మం జిల్లా తొలి పార్లమెంటు సభ్యులు విఠల్ రావు ఆయన ఢిల్లీలో పోరాటం నిర్వహిస్తుంటే, సింగరేణిలో కొమరయ్య ఆధ్వర్యంలో 40 రోజులు సమ్మె నిర్వహించి సాధించిన లాభాల బోనసె నేడు సింగరేణి కార్మికులు పొందుతున్న పి ఎల్ ఆర్ బోనస్... అదే దీపావళి బోనస్...రష్యాకు వెళ్లి కార్మిక చట్టాలు లాభాల్లో వాటాలను తెలుసుకొని వచ్చి సింగరేణిలో కూడా లాభాల బోనస్ కోసం పోరాటం నిర్వహించిన విఠల్ రావు, మనుబోతుల కొమరయ్య, వంగ రాజేశ్వరరావు.. బోనస్ రావాల్సిందిగా డ్రాఫ్టింగ్ నిర్వహించిన చింతల ఎల్లయ్య, ఇమామ్ లు అన్ని విధాలుగా లీగల్ అథారిటీ లాయర్ ఆళ్ల గురు ప్రసాదరావు లు వ్యవహరించారు. పార్లమెంటులో లాభాల బోనస్ చట్ట బద్ధమైన రోజే విఠల్ రావుకు, గురు ప్రసాదరావుకు చింతల ఎల్లయ్య లకు ఆడపిల్లలు పుట్టారు. పోరుబాట ఉన్న నేపథ్యంలో అరుణ...అరుణ ఎరుపు లో బోనస్ జ్ఞాపకార్థంగా ఆ ముగ్గురి ఆడపిల్లలకు అరుణ అని నామకరణం చేశారు. లాభాల బోనస్ విషయములో సింగరేణి అంతా సమ్మెతో అగ్నిజ్వాల గా మారిన తరుణం లో సింగరేణి కార్మికులు ...సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కు వెన్నంటి ఉండి లాభాల బోనస్ హక్కు సాధించే వరకు బావులు లేవు.. బడులు లేవు బజార్ అంతా బందు తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం విద్యుత్ శక్తి లేక అంధకారంలో సాగడంతో నాటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సైతం ముందుకొచ్చి గని కార్మికుల పోరాటాలకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటుకు సిఫారసు చేస్తూ.. నాటి ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులందరూ కామ్రేడ్ విఠల్ రావు వెంట ఉండి చట్టసభల్లో లాభాల బోనస్ అంగీకరిస్తూ గెజిట్ రిలీజ్ చేశారు. ఇది 1964 లో జరిగిన బొగ్గు గని కార్మికుల వీరోచిత పోరాటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి యూనియన్ సాధించిన అపూర్వ లాభాల బోనస్ కానుక.... అదే దీపావళి పండుగ ముందు ఇచ్చే బోనస్...( సింగరేణి లో దీపావళి బోనస్ చెల్లింపు జరుగుతున్న సంధర్బంగా...ఈ స్టోరీ)... సేకరణ సోషల్ మీడియా నుంచి....తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ కార్యదర్శి.




# బీసీ రాష్ట్ర బంద్ కు డిహెచ్పిఎస్ సంపూర్ణ మద్దతు.

**డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్.**

**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంధు పిలుపుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ తెలిపారు. పెగడపల్లి మండల కేంద్రంలో సంపూర్ణ మద్దతు తెలుపుతూ డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రధాన కూడలిలో కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూమేశ్వర్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42% బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర బీజేపీ అధికార ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు బీసీలను నిరాశ పరిచిందని ఆవేదన వ్యక్త పరిచారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలయితే విద్యార్థుల కు, రాజకీయ నిరుద్యోగులకు, నిరుద్యోగ యువతి యువకులకు పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని అన్నారు. బీసీ బందుకు దళిత కుల పోరాట సమితి ప్రత్యక్షంగా పాల్గొంటుందని బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు.




## 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం 18న జరిగే బంద్ ను జయప్రదం చేయండి డాక్టర్ మాచర్ల బిక్షపతి

**సామాన్యుడి అస్త్రం జనగామ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బంద్ ను జయప్రదం చేయాలని డాక్టర్ మాచర్ల బిక్షపతి ఓ ప్రకటనలో కోరారు బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9 ని హైకోర్టు కొట్టి వేసింది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బీసీ సంఘాల ఐక్య వేదిక రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో ఈ రిజర్వేషన్లు చేర్చడం ద్వారా దీన్ని సాకారం చేయాలని డిమాండ్ తో ఈ నెల18న రాష్ట్ర బంద్ కి పిలుపునిచ్చింది న్యాయబద్ధమైన ఈ బంద్ పిలుపు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు మద్దతు ఇచ్చి ఐక్యంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ ఈ న్యాయమైన డిమాండ్ ని రాజ్యాగంలో లో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నాం రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు శాసనసభ లో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ అటు కేంద్ర ప్రభుత్వ గానీ పట్టించుకోవడం వల్ల నోటి కాడి ముద్దని లాగేస్తున్నట్టు గా బీసీ ప్రజలు నేడు భావిస్తున్నారు కాబట్టి 18 న జరిగే బంద్ కు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సంఘాలు సంస్థలు మేధావులు యువకులు, విద్యార్థులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరుతున్నాను



## తెలంగాణ బంద్ కు బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఆసర్ల సుభాష్ సంపూర్ణ మద్దతు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** బీసీ 42% రిజర్వేషన్ల తలపెట్టిన అన్ని బీసీ సంఘాలు పిలుపు మేరకుమద్దతుగా తెలంగాణ బంద్ కు బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఆసర్ల సుభాష్ తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది ఈ యొక్క బందులో వాణిజ్య వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేయాలను శాంతియుతంగా ఉండాలని రాష్ట్ర ప్రజలందరిని కోరుకుంటున్నా



## ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీలు హక్కులను కోల్పోవడమే

**కాంగ్రెస్ రాష్ట్ర ఓబీసీ సెల్ దేగల**

**సామాన్యుడి అస్త్రం వలిగొండ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం మాట్లాడుతు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించిగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానము సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మసానము లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని టీపీసీసీ ఓబీసీ సెల్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికీ అంత శాతం హక్కులు రావాల్సి ఉందని బీజేపీ ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బిసిలకు 42% రిజర్వేషన్ అమలుకకుండా కుట్రలు పన్నుతున్నది అని విమర్శించారు బీసీల రిజర్వేషన్ అమలు పై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయడమే అని అన్నారు బేషరతుగా బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్లో చట్టం తీసుకొచ్చి శాశ్వతముగా అమలు చేయాలి అని కోరారు.



## నంచర్ల లో ఎంపీడీవో సందర్శన

**నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో**



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :**శశి కుమార్ రెడ్డి పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో సందర్శించి మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీ కాంత్, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, సాయిల్ల రాకేష్, సూర అంజి, పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో నిర్వహించిన కరాటే యు 17 క్యాటగిరిలో కేజీబీవీ పాఠశాల విద్యార్థులు

**సామాన్యుడి అస్త్రం జనగామ:** ఎస్ జి ఎఫ్ గేమ్స్ జనగామ నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు లో నిర్వహించిన కరాటే యు 17 క్యాటగిరిలో జనగామ జిల్లా నర్మేట మండలం కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిహెచ్ ప్రసన్న గోల్డ్ మెడల్ అదే విధంగా 10వ తరగతి చదువుతున్న బి డింపుల్ బ్రోజ్ మెడల్ బి గంగోత్రి బ్రోంజ్ మెడల్ ఈ ముగ్గురిని మాస్టర్ కొయ్యడ రవి యాటెల్లి విక్రమ్ జి సి డి ఓ గౌసే మేడం ఎస్ ఓ మేడం రజిత మేడం పిటి టీచర్ స్వర్ణ రాణి అభినందించారు ఈ ముగ్గురు జనగామ జిల్లాకు మంచి పేరు తేవాలని గౌస్ మేడం గారు ఎస్ ఓ రజిత మేడం మాస్టర్ కొయ్యడ రవి యాటెల్లి విక్రమ్ పిటి స్వర్ణరాణి తదితరులు పాల్గొన్నారు



# తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సింగరేణి కార్మికుడికి సహోద్యోగుల ఔదార్యం

**ఖర్చులకు 70వేల రూపాయలు ఆర్థిక సహాయం**

**డంపర్ సెక్షన్ ఉద్యోగుల సామాజిక సేవలు స్ఫూర్తిదాయకం**

**ముఖ్య అతిథి వూకంటి ప్రభాకర్ రావు ప్రశంస**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి డంపర్ సెక్షన్ కార్మికుడు మడి రామారావు జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు గత కొంతకాలంగా తీవ్ర ఆరోగ్యంతో బాధపడుతున్నాడు వైద్యపరంగా సింగరేణి సంస్థ సహకారం అందిస్తోంది. ఇతర ఆర్థిక అవసరాల రీత్యా తోటి కార్మికుడి ఇబ్బందులను తెలుసుకున్న డంపర్ సెక్షన్ అధికారులు సూపర్వైజర్లు కార్మికులు మానవతా దృక్పథంతో తోటి కార్మికుని ఆదుకోవాలని తలంపుతో శుక్రవారం నాడు డంపర్ సెక్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఖర్చులకు 70వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్మిక నాయకులు సామాజిక కార్యకర్త వూకంటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ సహోద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, సమీప గ్రామాల ప్రజలు, అనాథలు, వృద్ధులు, నిరుపేద విద్యార్థులు వరద బాధితులు అగ్ని ప్రమాద బాధితులు ఇలా ఎవరికి ఏ కష్టం వచ్చినా "మేము సైతం" అంటూ వారిని ఆదుకోవడంలో సింగరేణి ఉద్యోగులు ఎల్లప్పుడూ ముందుంటారని అలాంటి సామాజిక సేవా కార్యక్రమాల లో డంపర్ సెక్షన్ ఉద్యోగుల సామాజిక సేవా స్ఫూర్తి చాలా గొప్పదని ఆయన కొనియాడారు వైద్య పరంగా మెరుగైన వైద్యంతోపాటు సానుకూల దృక్పథంతో రామారావు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డంపర్ సెక్షన్ ఉద్యోగులు నక్కా వసంతరావు, పెద్ద నాగయ్య, శివ, దాల వెంకటేశ్వర్లు, ఎన్. విల్సన్ రాజ్, డి. వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కారానికై మణుగూరు ప్రజా భవన్ కార్యాలయం ముందు ధర్నా




**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : ఆశ్రమ పాఠశాల పిఎంహెచ్ లో పనిచేస్తున్నటువంటి హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కారానికి స్థానిక పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు ప్రజా భవన్ కార్యాలయం ముందు నాలుగు మండలాల వర్కర్లు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ గత 36రోజుల నుండి సమ్మె చేస్తున్న హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆదివాసి పిల్లల విద్యకు తోడ్పడే విధంగా వంటలు వండి పెడుతున్నటువంటి హాస్టల్ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జీవో తీసుకొచ్చి ఉన్నటువంటి జీతాలను తగ్గించిందని. పాత జీవోలో సుమారు 18000 వస్తున్నాయని, కొత్త జీవో అమల్లోకి వచ్చాక హాస్టల్ వర్కర్ల వేతనాలు 11000 తగ్గాయని, పెరుగుతే ఆనందించాల్సిన కార్మికులు, జీతాలు తగ్గించిన కాంగ్రెస్ పై కార్మికులు ఆందోళనకు దిగారని 36 రోజులు చేస్తున్న ఆందోళన నేటికి పరిష్కారం చేయలేదని ఇప్పటికైనా గిరిజన మంత్రి, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకురాలు బండారు సారిక, కౌసల్య, ముసలయ్య, లక్ష్మి, రాజేశ్వరి, బద్రి, చర్ప నరసింహారావు, సబిత, సత్యం, కంగాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి..

**బీసీ రిజర్వేషన్ కి బిజెపి అడ్డుపడుతుంది..**

**సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ**

**ప్లకార్డులతో అంబేద్కర్ వద్ద నిరసన**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సిపిఎం సంపూర్ణంగా మద్దతిస్తుందని మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు అన్నారు. శుక్రవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ఓట్ల రాజకీయం చేస్తుందన్నారు బిజెపి బీసీ బిల్లుకు అడ్డుపడుతుందన్నారు. నేడు నిర్వహించే రాష్ట్ర బందులు బిజెపి ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు. దీనికి వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా మండల స్థాయిలో నిరసనలు తెలియజేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై కేంద్రం రాజకీయ ఆటలాడుతుందని అన్నారు. సామాజిక న్యాయం కోసం పేద వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అవసరమైన రిజర్వేషన్లను అడ్డుకోవడం బిజెపి ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు రుద్ర నాగరాజు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, మండల కమిటీసభ్యులు తోట పద్మ, కోంద్రు గౌరీ, పల్లపు నాగేశ్వరరావు, గుండు భీమయ్య, ఖతీజా బేగం, బండారు సారిక, కోశయ్య, దేవా, బాలకృష్ణ, రాజు, శ్రీను, సురేష్, రాము, గుర్రం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలి

**ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీని అభినందించిన వైరా ఎమ్మెల్యే, మాలోతు రాందాస్ నాయక్**



**సామాన్య అస్త్రం వైరా:** ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కొత్త పాలకవర్గం కృషి చేయాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన గుగులోతు లచ్చిరాం నాయక్, మరియు మార్కెట్ డైరెక్టర్ ను ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో పత్తి పంట అత్యధిక గా దిగుబడినిచ్చే మండలాల్లో ఏనుకూరు మండలం ప్రథమ స్థానంలో ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు, ఈ ప్రాంతంలో పత్తి, మిర్చి, తోపాటు ఇతర పంటలు అధికంగా సాగు జరుగుతాయని, రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మార్కెట్ కు వచ్చే రైతుల కు సౌకర్యాలు కల్పించాలని పాలకవర్గాన్ని ఎమ్మెల్యే రామదాసు నాయక సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, పంతగాని నరేష్, భూక్య సురేష్, సామేలు, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీఓ



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి** : నంచర్ల గ్రామ పంచాయతీ ఫైళ్లను ఎంపీడీవో శశికుమార్ రెడ్డి పరిశీలించి పారిశుధ్యం మరియు ఇందిరమ్మ ఇండ్ల పని తీరును పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఇంకా మిగిలిన పనులను త్వరితగతినా పూర్తి చేయాలనీ ఆదేశించారు.

## లింగాపూర్ గ్రామం లో ఏఫ్ ఏం డి టీకాల శిబిరం



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి** : లింగాపూర్ గ్రామంలో ఏఫ్ ఏం డి టీకాలు వేయడం జరిగింది. తాజా మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గారు మరియు మాజీ యం పి పి సత్తన్న గారు మరియు పంచాయితీ సెక్రటరీ లావణ్య గ్రామ ప్రజలకు చాటింపు వేయించి లింగాపూర్ గ్రామంలో జంతువులకు టీకాల ప్రయోజనాన్ని పెంచడంలో సాయపడ్డారు. ఈ కార్యక్రమం లో రైతులు రాచూరి బాబు, కాశెట్టి బూమయ్య, చానాల నర్సయ్య, తోట వెంకటేష్, రాధా పోశవ్వ, హ్యామ్లెట్ ఉప్పుపల్లెలో ఉప్పు మంజుల, కడారి లక్ష్మణ్, కట్ల శ్రీను, ఉప్పు రవి, గజ్జి గంగయ్య మరియు సిబ్బంది డాక్టర్ హేమలత, వెటర్నరీ అసిస్టెంట్ మతీన్, ఓఎస్ వినీత్. గోపాలమిత్రలు- శంకరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కార్మికులు సమస్యల మీద కాలక్షేపం చేస్తున్న యాజమాన్యం


- సింగరేణి మారు పేర్ల సమస్య

- పెర్క్స్ మీద అలవెన్స్

- మెడికల్ బోర్డు

- మైనింగ్ స్టాఫ్ . టెడ్స్ మెన్ స్టేబుల్ జాబ్

- డిస్మిస్ అయిన కార్మికులకు మరోక అవకాశం ఇప్పించాలి




**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** సింగరేణి లో రాజకీయ జోక్యం పెరిగిపోయింది గుర్తింపు సంఘం సమావేశాల్లో కార్మిక సమస్యలు ను విస్మరిస్తున్న యాజమాన్యం సింగరేణి లో ఈ సంవత్సరం 2025 మార్చి 24 తేదీన సి అండ్ ఎండి బలరాం నాయక్ తో పలు రకాల హామీల పైన స్ట్రక్చర్ సమావేశం లో కార్మికుల కు వివిధ సమస్యలపైన స్పందించిన కూడా ఇంత వరకు సమస్యలను పరిష్కారం కావడం లేదు సింగరేణి కార్మికులు గుర్తింపు సంఘం గెలిచినప్పటి నుంచి వివిధ సమస్యలు పైన ఎన్ని సార్లు యాజమాన్యం కి స్పందన లేకుండా పోయింది ప్రస్తుతం కార్మికుల సమస్యలు పైన సింగరేణి యాజమాన్యం కాలక్షేపం చేస్తుంది జిఎం ఆఫీస్ ముందు ధర్నాలు చేసిన వినతి పత్రాలు అందచేసిన కూడ కార్మికుల సమస్యల మీద అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కార్మికుల కు సమస్యలను ఇంతకు ముందు సాధించిన హక్కులను సమ్మె ద్వారా సాధించుకున్నారు సమస్యలు పరిష్కరించుకుంటే అన్ని కార్మిక సంఘాలు తో కలిసి సమ్మెకు పిలుపునిస్తాం అని కార్మికుల్లో చర్చ జరుగుతున్న విశ్వాసినయ సమాచారంసమ్మె ఆలోచన దిశగా కార్మిక వర్గం

## రావులపాలెంలో నిర్వహించిన బీజేపీ మండల కమిటీ సమావేశం

పార్టీ సమావేశంలో

ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్.

నూతన జీఎస్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న నాయకులు.



**సామాన్యుడి అస్త్రం కోనసీమ** : రావులపాలెం. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి స్వదేశీ ఉత్పత్తులనే ప్రోత్సహించాలని బీజేపీ నేతలు అన్నారు భారతీయ జనతా పార్టీ రావులపాలెం మండల అధ్యక్షులు కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి అధ్యక్షతనతో గురువారం నాడు ఆయన స్వగృహం వద్ద బీజేపీ మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి స్వామి ముఖ్య అతిధిగా విచ్చేశారు మండలంలోని ఈతకోట గ్రామానికి చెందిన మండవిల్లి సతీష్ బీజేపీలో చేరారు ఆయనకు పార్టీ కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా నాగిరెడ్డి స్వామి. కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్. ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్ రావులపాలెం మండల కన్వీనర్లు గంద్రోతు వీరగోవిందరావు. మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ ని ప్రజల్లోకి తీసుకెళ్ళలన్నారు దేశంలో తయారవుతున్న స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే ఆ పరిశ్రమల అభివృద్ధి సాధిస్తాయని తద్వారా సమాజంలో అనేకమందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడి ప్రతీ ఇంట స్వదేశీ ఇంటింటా స్వదేశీతో దేశం అభివృద్ధిపథంలో నడుస్తుందన్నారు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీ ఫలాలు ప్రతీ ఒక్కరికి అందాలంటే అవగాహనా అవసరమన్నారు జీఎస్టీ సంస్కరణలతో అన్ని రంగాలకు లబ్ధిచేకురేలా ఎన్డియే ప్రభుత్వం జీఎస్టీని తగ్గించిందన్నారు జీఎస్టీ 2.0 రాక ముందు వచ్చిన తర్వాత వస్తువుల ధరలను పరిశీలించాలన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షురాలు నందం శ్రీలక్ష్మి. మండల ప్రధానకార్యదర్శి మంచిగంటి కృష్ణ. మద్దింశెట్టి శ్రీనివాస్. కంకటాల వెంకటరత్నం (నాని ). బోర్రా ఆంజనేయులు. బుజ్జి. శ్రీను. నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మణుగూరు సింగరేణి ఏరియా పర్సనల్ విభాగ సమీక్షా సమావేశం

**సిబ్బంది సంక్షేమం, పారదర్శకతపై దృష్టి సారించాలని సూచించిన డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** తేదీ:17-10-2025, జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరం నందు శుక్రవారం నాడు డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్ అధ్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ లకు సంబందించిన సంక్షేమ అధికారులు, పి.ఓ.ఏ లు మరియు ఆయా డిపార్ట్మెంట్ మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించబడినది. ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ఎస్.రమేష్ ముందుగా 2020, 2021, 2022, 2023 2024 సం"రాలలో గైర్ హాజరు అయిన కార్మికుల చార్జిషీట్ ఎంక్వైరీ ప్రక్రియ సమీక్షించారు. అనంతరం ఇతర కారణాల వల్ల చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ స్టేటస్ ను సంబందిత సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ. సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి. ముఖ్యంగా.. 15-10-2025 వరకు పికేఓసి, కేపియూజి, ఎం ఎన్ ఓసిపి, కేసిహెచ్పి, ఏరియా వర్క్ షాప్ ఏరియా హాస్పిటల్ మరియు ఇతర విభాగాలకు సంబందించిన కారుణ్య నియామకాల మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సకాలంలో క్లెయిమ్స్ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు ఉద్యోగం విలువ తెలిసి వచ్చేల కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలి. ఆర్టిఐ స్టేటస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగుల పదవి విరమణ బెనెఫిట్స్, సి.ఎం.పి.ఎఫ్. పెన్షన్, గ్రాట్యుటీ, అదే విధంగా హెచ్.బి.ఏల్.ఐ.ఆర్.ఎస్/ సి.పి.ఆర్.ఎం. ఎస్ క్లైమ్స్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియర్ చేయాలి. కోర్ట్ కేసుల పురోగతి వివరాలు వెబ్సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులకు ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్డిఎఫ్సి మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లలో కార్పొరేట్ సాలరీ అకౌంట్ ఓపెనింగ్ వివరాలు ఎప్పటికప్పు అడిగి తెలుసు కోవాలన్నారు. 2024 లో గైర్ హాజరు ఉద్యోగులకు అలాగే 30-09-2025 వరకు 50 లోపు మస్టర్లు చేసిన ఉద్యోగులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు. క్వార్టర్స్ నియామకం, పీనల్ రెంట్, హెచ్ఆర్పి, క్వార్టర్స్ ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేయాలని సూచనలిస్తూ అర్హత గల పెన్షన్ హోల్డర్స్ యొక్క రీవైజిడ్ పిపిఓ ఇష్యూ చేయడానికి సంబందిత పత్రాల సేకరణ వివరాలను తెలుసుకోవడం జరిగింది. క్యాడర్ స్కీమ్ ప్రోమోషన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. సిఎంపిఎఫ్ పోర్టల్ మరియు ఉద్యోగ పర్సనల్ వివరములతో కూడిన ఎంప్లాయీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ పోర్టల్ వినియోగించుటకు ఉద్యోగులలో అవగాహన పెంపోదించాలని సూచించారు. మాజీ ఉద్యోగులు సిపిఆర్ఎంఎస్ మరియు పెన్షన్ రినివల్ కొరకు మీసేవ సెంటర్ లో రినివల్ చేసుకోవాలని తెలియజేశారు. పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, సీనియర్ పర్సనల్ అధికారులు సంక్షేమ అధికారులు, మినిస్టియల్ సిబ్బంది మరింత నిబద్ధతతో పని చేస్తూ పారదర్శకంగా తమ వంతు సేవలు అందించాలి అని తెలియజేశారు. వైద్య పుస్తకాల డిజిటలైజేషన్ కోసం సింగరేణి ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల ఫోటోస్ మరియు ఆధర్ నెంబర్లు సేకరించి ఎస్ఏపి నందు అప్లోడ్ చేయడం గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నియమితులైన ఉద్యోగులకు సిఎంపిఎఫ్ త్వరగా ఎలాట్ మెంట్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిజిఎం (పర్సనల్) ఎస్.రమేశ్, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, సీనియర్ పిఓలు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వర రావు, డి.నరేశ్, మేనేజ్మెంట్ ట్రైనీ( పర్సనల్) వంశీ కృష్ణ, సాయి మౌనిక, డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.నరసింహ రావు, పికేఓసి పిఏ మధు, ఓసి-4 పిఏ ఎండి.షాబుద్దీన్, సీనియర్ అసిస్టెంట్ సుభాని, అన్ని విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి

**సమస్యల పరిష్కారానికి అధికారుల చొరవ చూపించండి**

**పిజిఆర్ఎస్ కు 186 అర్జీలు**

**ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పిఒ తిరుమణి శ్రీపూజ**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 186 వినతులు వచ్చాయి. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , పాడేరు ఐ టి డి ఏ పి ఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె. సాహిత్, డిఆర్ఓ కె. పద్మలత, గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. లోకేశ్వరరావు సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. అర్జిదారులు మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలి, అర్జీలు నేటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చున్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం. ఏపీ. గవర్నమెంట్ డాట్ ఇన్.(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ను సంప్రదించవచ్చున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని పాడేరు నియోజకవర్గం ఎం ఎల్ ఏ మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారు జి.మాడుగుల మండలం కొరపల్లి పంచాయతీ లో గన్నెల్బ నుండి ఆగంపాడు వరకు , గన్నెల్బ నుండి ఆనర్భ వరకు , కిటుముల నుండి సంగులోయ వరకు , పెదజాగీరు పాఠశాల నుండి గ్రామ సర్పంచ్ ఇంటి వరకు , కిటుముల ప్రధాన రోడ్ నుండి తోటలగోంది వరకు వయ్యంపల్లి ప్రధాన వీధి నందు బి టి రోడ్స్ మరియు సి సి రోడ్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టవలసిందిగా వినతి పత్రం అందించారు హుకుంపేట మండలం భీమవరం పంచాయతీ గుమండు గండు గ్రామం ఎన్. సన్నిబాబు సర్పంచ్ గ్రామంలో రోడ్డు మంజూరు కోరుతూ వినతి సమర్పించారు పెదబయలు మండలం కుంతర్ల పంచాయతీ బోడ్డాపుట్టు గ్రామం యం. బాబుజీ గ్రామంలో రోడ్డు నిర్మాణం మరియు బొంగరం పంచాయతీ వంజుర్భ గ్రామంనకు జలజీవన్ మిషన్ ద్వారా మంచి నీటి సౌకర్యం కల్పించమని అర్జి పెట్టుకొన్నారు అనంతగిరి మండలం కొండిబ పంచాయతీ కొండిబ గ్రామస్తురాలు కె. సత్యవతి వితంతు పింఛను మంజూరు కోరుతూ వినతి అందించారు అనంతగిరి మండలం జీనబాడు పంచాయతీ జీనబాడు గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల నందు పరీక్ష కేంద్రం మంజూరు కోరుతూ గ్రామస్తులు జి . సురేష్ , పి. దేముడు, బి. గంగరాజు వినతిపత్రం సమర్పించారు ముంచింగిపుట్టు మండలం పెదగూడ పంచాయతీ సారథి గ్రామం పి. సత్యారావు , వి. ఆనందరావు, వి. నీలకంఠ గ్రామం నందు అంగన్వాడీ భవన నిర్మాణం మంజూరు కోరుతూ దరఖాస్తు అందించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బి ఎస్ నంద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, డ్వామా పిడి విద్యాసాగర్ , డిఆర్డిఎ పిడి వి మురళీ, సివిల్ సప్లై డి యం వి. మోహన్ ,రహదారులు భవనాల శాఖ ఈఈ బాల సుందర బాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పి ఎస్ కుమార్, డిపివో కె.పి. చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ .జయప్రకాష్ పలువురు తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.

# డల్లా పల్లి -చీకుమద్దుల తారు రోడ్డు...ప్రారంభం చేయాలనీ డోలి మోతల తో గిరిజనులు ఐటీడీఏ కు ర్యాలీ

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** హుకుంపేట మండలం లోని, డల్లా పల్లి నుండి గుమ్మడి గుంట, మీదుగా. .చీకుమద్దుల వరకు మంజూరురైన తారు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ.... గిరిజన ప్రజలు వంద లాదిమంది గిరిజనులు ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్, సినిమా హాల్ సెంటర్ మీదుగా...ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ డోలి మోతల తో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో.. హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు మాట్లాడు తూ.....డల్లా పల్లి నుండి గుమ్మడి గుంట మీదుగా... చీకుమద్దుల వరకు ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పథకం లో తారు రోడ్డు రూ 3కోట్ల తో మంజూరై... మూడేళ్లయిందని... తారు రోడ్డు వెయ్యడం మరిచారన్నారు. వర్ష కాలం వస్తే... రోడ్లు బురద మయంగా.. మారీ, అత్యవసర సమయాల్లో... అంబులెన్సు కూడ రావటం లేదన్నారు.రెండు నెలల క్రితం.. పిడుగు పాటు లో గిరిజను లకు, పశువుల కు ప్రమాదం వాటిల్లితే.. డోలి మోతల తో తరలించమన్నారు. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభం చేయాలని... డిమాండ్ చేశారు.అనంతరం... ఐటీడీఏ కు చేరుకుని పి ఓ. తిరుమణి శ్రీ పూజ కు వినతిపత్రం అందించగా.. స్పందించిన పీ ఓ.. ఐదు రోజు ల్లో.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో... చీకుమద్దుల మాజీ ఎంపీటీసీ... కొర్ర మత్స్య రాజు, సర్పంచ్ లు సూకూరు బొంజన్న దొర, సోకెలి కృష్ణా రావు, మాజీ సర్పంచ్ సూడిపల్లి లక్ష్మీ ప్రమీల,వైస్ సర్పంచ్ ఉత్రన్న, ఆదివాసీసేన జిల్లా కన్వీనర్ సీ హెచ్ రాజు బాబు, వార్డు మెంబర్ లు కొండ తాబెలి నాగేశ్వర్ రావు, పొట్టన్న, పీసా నాయకులు జన్ని అప్పల స్వామి ,తామర్ల బుజ్జి బాబు, మర్రి నాగ రాజు, గెమ్మెలి కామేశ్వర రావు,



ప్రసాద్, మహిళలు గెమ్మెలి ఈశ్వరమ్మ, సూకూరు అప్పలమ్మ, మత్స్య కొండమ్మ, లక్ష్మి, యువత... జయ కృష్ణ,భాస్కర్,మత్స్య రాజు, ఈశ్వర్ ప్రసాద్, నారాయణ రావు, వందలాది మంది గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం వర్కర్ల పెండింగ్ జీతం తక్షణమే విడుదల చేయాలని ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా

సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సత్రపల్లి సాంబశివరావు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలు పరిష్కారానికి స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా చేసిన వర్కర్లు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి సరికాదని ఆరు నెలలుగా జీతాలు లేక బిల్లులు రాక అప్పుల పాలయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రతి ఒక్కరికి నెలకు పదివేలు ఇస్తానని అమలు చేయట్లేదని వారన్నారు. డైట్ పెంచి వాటికి సరిపడా బిల్లులు కూడా ఇవ్వట్లేదని పిఎఫ్, ఈఎస్ఐ వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ వంటివి సౌకర్యాలు కల్పించాలని ఎంఈఓ స్వర్ణ జ్యోతి కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. ఈ ధర్నాలో మధ్యాహ్నం భోజన మండల కార్యదర్శి ఎన్.శైలజ సిఐటియు నాయకురాలు బీ.సారిక, కే.సరిత, శాంతి, రమాదేవి, వరాలు, సరోజినీ, భద్రమ్మ, నాగమ్మ, ఎస్కేగౌస్య బేగం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అన్నదానానికి భారీ విరాళాన్ని అందజేసిన పూసల దంపతులు.

౦ పూసల దంపతులను ఘనంగా సత్కరించిన ఉత్సవ కమిటీ సభ్యులు.



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆలమూరు మండలం నర్శిపూడి తూర్పు వీధి పాత రామాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీదేవి ఉత్సవ పందిరి వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో ఆలమూరు మండపేట మండలాల నుండి వేల సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి పేరున నిర్వహించే ఈ అన్నదానం మరింత భారీగా నిర్వహించాలని అదే గ్రామానికి చెందిన పూసల శ్రీనివాసు, శ్రీమతి రాజేశ్వరి దంపతులు రూ.50 వేలు భారీ విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. విరాళాన్ని అందించిన పూసల దంపతులకు ఉత్సవ కమిటీ సభ్యులు పూలమల్లలతో ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. అమ్మవారి అన్న సంతర్పణ ఎంతో ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను పూసల దంపతులు అభినందించారు.

## పాడేరు ఐటిడిఏ పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఉత్పత్తుల స్టాల్ ఆకర్షణగా మారింది



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ మరియు మార్కెట్ చేయడానికి ఒక ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.రైతు సాధికార సంస్థ (ఆర్ వై ఎస్ ఎస్.) సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగాయలు, పప్పుధాన్యాలు మరియు ఇతర ఆహార పదార్థాలను స్టాల్లో విక్రయించారు. పద్ధతిలో పండించిన ఉత్పత్తుల కొనుగోలుకు ప్రజలు అధికంగా ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఏ డి ఎ ప్రభాకర్ రావు , వెలుగు సంస్థ ఏ డి పి,మురళి , ఏ పి ఎం,చిన్నారావు సందర్శించి రైతులతో మాట్లాడి, స్వయంగా ప్రకృతి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, గిరిజన ప్రాంతాల్లో సురక్షితమైన మరియు నిలకడైన వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంలో అధికారులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులను ప్రోత్సహించాలి అని పిలుపునిచ్చారు.

## వీరులపాడు మండలం తాట్టిగుమ్మి గ్రామంలో ఉచిత వైద్య సేవ



**సామాన్యుడి అస్త్రం ఎన్టీఆర్ :** కారుణ్య ఎమర్జెన్సీ అండ్ జనరల్ హాస్పిటల్,డా. సురేష్ బాబు మొండ్రు ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు ఈరోజు జె సి వి మ్ పాస్టర్ ఫెలోషిప్ వారి ఆద్వర్యంలో పాస్టర్ ప్రభాకర్ పాస్టర్ పెనుమూరి.ఇశ్రాయేల్ లవ్ గాడ్ మినిస్ట్రీస్ తరపున ఉచిత వైద్య సేవలు కారుణ్య ఎమర్జెన్సీ అండ్ జనరల్ హాస్పిటల్,డాక్టర్ సురేష్ బాబు సహాయంతో నిర్వహించారు.ఈ శిబిరంలో ఉచిత గుండె పరీక్షలు, కారుణ్య మెడికల్ ల్యాబ్, కెవి పారామెడికల్ కళాశాల విద్యార్ధులు, పాస్టర్ తోట సుధాకర్ సేవలు అందించారు. వంద మందికి పైగా ప్రజలు ఈ వైద్య సేవలు సద్వినియోగ పరచుకున్నారు.

# మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు పై అక్రమ కేసు

**సామాన్యుడి అస్త్రం ఎం.టి ఆర్ :** కంచికచర్ల పోలీస్ వారు నందిగామ మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు పై పెట్టిన అక్రమ కేసు ను నిరసిస్తూ, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నంద్రు బాబు విద్యాసాగర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల పై తరచూ అక్రమ కేసులు పెట్టటం పోలీసులకు ఆనవాయితీగా మారిందని, న్యాయవాదులపై ఇటువంటి ఆక్రమ కేసులు నమోదు చేయటం చాలా దారుణమని, తక్షణం పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి నందిగామ బార్ కి సంబంధించిన న్యాయవాదిపై కంచికచర్ల పోలీసులు నమోదు చేసిన తమ కేసులు వెంటనే రద్దు చేయాలని కోరినారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, బార్ సీనియర్ కౌన్సిల్ చావాలి సాంబశివరావు, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, లైబ్రేరియన్ ఆజాద్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ గూగులోతు రామారావు, కౌన్సిల్ మెంబర్స్ దారెల్లి అరుణ్ కుమార్, వేల్పుల కిషోర్, సీనియర్ న్యాయవాదులు కన్నెగంటి జీవరత్నం, మన్నెం నారాయణరావు, దాసరి వెంకట్రావు, పాలెపు వెంకట నరసింహారావు, ఈశ్వర ప్రగడ రంగారావు, పింగళి లక్ష్మీనరసింహారావు, కొనకంచి



శ్రీనివాసరావు మంద వజ్రయ్య, షేక్ సైదా, నంద్రు శ్రీరామ్మూర్తి, దగ్గుపాటి కమలాకర్ రావు, ప్రభు జి, గుంజి వాసు, కోటా దేవదాస్, యర గొర్ల రామారావు, గింజుపల్లి రమేష్ ,గంటా నాగేశ్వరరావు, ఎక్కిరాల హనుమంతరావు, కొండలరావు, ప్రదీప్ ,పవన్ కుమార్, ఉప్పులూరి జవహర్ బాబు, పంది ప్రకాష్, గుడిశ సుమన్, కొమ్మినేని మౌళేశ్వరరావు, కస్తాల నూతన్, వేదుల సుబ్రహ్మణ్యం, కర్ల నాగభూషణం,వేల్పుల ప్రభాకర్ రావు,మొగిలిచర్ల లక్ష్మీకాంతం, పైడాకుల కృష్ణ ప్రసాద్, ఎరగని వీరబాబు, బెజవాడ గోపి, నెలకుదిటి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నందిగామ ఆర్డీవో గారికి వినతి పత్రం సమర్పించినాము.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి

బిఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలి

బిదాడి వెనుక ఉన్న శక్తులకు శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలి

-ఆలమూరు మండల ఎమ్మార్పీఎస్బి నాయకులు ఉండ్రాజవరపు పెద్దరాజు,డాన్ సూరిల ఆధ్వర్యంలో నిరసన

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ఇటీవల అత్యుత్తమ న్యాయస్థానం చీఫ్ జస్టిస్ బి.ర్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం తహసిల్దార్ కార్యాలయం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఉండ్రాజవరపు పెద్దరాజు, జిల్లా ఇంచార్జ్ డాన్ సూరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అక్టోబర్ 6, 20 25 రోజు నా భారత అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి బెంచ్ మీద వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి తన షూస్ విసిరి దాడికి పాల్పడడం అనాగరికమని ఎమ్మార్పీఎస్ నాయకులు ఖండించారు.ఈ దాడి పూర్తిగా ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే




ఉందని కావున సమస్త భారతీయులను ఈ దాడి ఎంత గానో కలిసి వేసిందని ఆలమూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు నాయకులు దాడిని ఖండించారు. దాడి చేసిన వ్యక్తి రాకేష్ కిషోర్ ను అతను ప్రోత్సహించిన సంఘవిద్రోహక్క శక్తులను గుర్తించి వారి పైన కేసులను నమోదు చేసిబి వెంటనే అరెస్టు చేయాలని ఆలమూరుమండల లో ఉన్న వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులందరూ ఆలమూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కే ప్రకాష్ బాబు కు ఎమ్మార్పీఎస్ నాయకులందరూ రిప్రజెంటేషన్ ను ఇచ్చియున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉండ్రాజ వరపు పెద్దరాజు, ఎమ్మార్పీఎస్ కోనసీమ ఇంచార్జ్ డాన్ సూరి, లంక వెంకటరమణ,ఉండ్రాసపు ప్రసాద్,కొమ్ము నాయుడు,లాజర్, పలివెల తేజ, ఉండ్రాసపు గిరీష్, పలివెల ఆనంద్, లంక శ్యామ్, పేరవరం సత్తిబాబు, కొడమంచిలి హరీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దిగువ పేడపల్లి గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల డిమాండ్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి జిల్లా పెదబయలు మండలం , వనబంగి పంచాయతీ పరిధిలో దిగువ పేడపల్లి గ్రామంలో త్రాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, సీసీ రోడ్లు , వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం(అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ), (ఏ ఐ ఎఫ్ టి యు ), మరియు ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల నాయకులు ఐటిడిఎ అధికార్లకు డిమాండ్ చేశారు. శుక్రవారం దిగువ పేడపల్లి గ్రామంలో ప్రజా సంఘాల నాయకులు ఆదివాసులతో సమావేశం నిర్వహించి ధర్నా చేశారు. తమకు మౌలిక వసతులు కల్పించాలంటూ ఆదివాసీలు ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం శుక్రవారం పాడేరు ఐటిడిఏలో నిర్వహించిన గ్రీవెన్స్ కు ఆదివాసీ ప్రజలతో కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టియు, పి ఓ డబ్ల్యు ( స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల నాయకులు వీ. రాజబాబు, కుంచె అంజిబాబు, డొక్కులూరి సంగీత, ఆర్ .దుర్గాదేవి మీడియాతో మాట్లాడుతూ... దిగువ పేడపల్లి గ్రామ ప్రజలకు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, ముఖ్యంగా వాటర్ పైప్ లైన్లు రిపేర్




చేయక పోవడం వల్ల త్రాగడానికి నీళ్లు అందక మంచినీళ్ల కోసం అలమటిస్తున్నారనీ అన్నారు. ఇంకా వ్యక్తిగత మరుగుదొడ్లు, సిసి రోడ్లు నిర్మించాలని అధికార్లకు కోరామన్నారు. జల్ జీవన్ మిషన్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇంటింటికి త్రాగునీరు అందిస్తున్నామని ప్రభుత్వాలు గొప్పలు చెప్పడం తప్ప ఏజెన్సీ గ్రామాల్లో అది అమలు చేయడం లో విఫలం అయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు నెంబర్ పాంగి శేఖర్, దేశ కమిటీ మెంబర్ పాంగి బాబురావు, గ్రామ పెద్దలు కొర్రా మల్లేష్, పాంగి బీసు, వంతల కొండబాబు, సరే బాబురావు, కుర్ర సింహాచలం, గొమ్మిల్లి నాగరాజు, పాంగి రమేష్, దిసారి మచ్చ రాజు, సారె ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ డ్రైవర్ హంకారం ప్రాణం తీసింది ..పేరుకే జిల్లా ఆసుపత్రి సమస్యలతో రోగులు అవస్థలు!

మృతుని కుటుంబం కన్నీటి పర్యంతం బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజనుల వైద్య సేవల కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూసి, పాడేరు లో ఏర్పాటు చేసిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి (జి.జి.హెచ్) ప్రారంభమైనప్పుడు ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది. కాని ఆ ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. ఆశలు నెరవేరే లోపే నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం, అధికారుల హంకారం ప్రజల ప్రాణాల మీద ఆటలు ఆడుతున్నాయి. జి.జి.హెచ్ సూపరిండెంట్



డాక్టర్ హేమలత దేవి బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆసుపత్రిలో పలు సమస్యలు పరిష్కారం కాకుండా యథాతథంగా కొనసాగుతున్నాయి. వైద్య సిబ్బంది లోపం, పరికరాల లోపం, మరియు రోగుల పట్ల నిర్లక్ష్యం రోజువారీ వ్యవహారంగా మారిపోయాయి. ముఖ్యంగా అంబులెన్స్ డ్రైవర్ల ప్రవర్తన పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల పాడేరు మండలం వంట్లమామిడి పంచాయతీ చౌడుపల్లి గ్రామానికి చెందిన మాదెల రామ్మూర్తి (వయసు 42) మలేరియా, టైఫాయిడ్ తో బాధపడుతూ ప్లేట్‌లెట్స్ తగ్గిపోవడంతో గంభీర స్థితిలో ఉన్నాడు. వైద్యులు అతన్ని వెంటనే విశాఖపట్నం కె.జి.హెచ్ కు తరలించాలని సూచించారు. అయితే, అప్పటికే ఉన్న అంబులెన్స్ డ్రైవర్ 'ఇంకో పేషెంట్‌ని తీసుకెళ్తున్నాను' అంటూ స్పందించకపోవడంతో ఒక గంటకు పైగా ఆలస్యం జరిగింది. తరువాత ఎట్టకేలకు మరో వాహనంలో తరలించే ప్రయత్నం చేసినా, మార్గమధ్యంలో రామ్మూర్తి ప్రాణం కోల్పోయాడు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ "సూపరిండెంట్ నిర్లక్ష్యం, డ్రైవర్ హంకారం వల్లే మా బిడ్డ చనిపోయాడు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## హైవే బాధితుల సమస్య పరిష్కారానికి ముందు రహదారి పనులు నిలిపివేయాలి!

ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు హెచ్చరిక




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** నష్టపరిహారం చెల్లించకముందు పనులు ప్రారంభం' 'బాధితులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదు!" పాడేరు, అక్టోబర్ 17:అల్లూరి సీతారామరాజు జిల్లాలో జాతీయ రహదారి ఎన్ హెచ్-516ఇ,విస్తరణలో భాగంగా కాఫీ తోటలు, పంట భూములు కోల్పోతున్న గిరిజన రైతుల సమస్యలను పరిష్కరించకుండానే రహదారి పనులు ప్రారంభించడం తీవ్ర అన్యాయం అని పాడేరు ఎమ్మెల్యే, వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తెలిపారు.ఈరోజు పాడేరు ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" సమావేశంలో బాధిత రైతులతో కలిసి ఆయన ఐటీడీఏ పీఓ ఇన్‌ఛార్జి, సబ్ కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గిరిజన ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తూ జీవనాధారం గా ఉన్న కాఫీ తోటలు, పంట భూములు ఇప్పుడు రహదారి విస్తరణ కింద నష్టపోతున్నాయి. జీ.కే. వీధి మండలం, పెదవలస, రంపుల చాపరాతిపాలెం, జి.మాడుగుల మండలం వంజరి, ములకాయపుట్టు, గెమ్మెలి పంచాయతీ పరిధిలోని వరిగెలపాలెం, కడగడ్డ గ్రామాలకు చెందిన సుమారు 150 కుటుంబాలు ప్రభావితమవుతున్నాయి," అన్నారు.అయితే ఇప్పటివరకు వారికి సరైన నష్టపరిహారం అందకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని మండిపడ్డారు. "ప్రభుత్వం మరియు అధికారులు తక్షణమే స్పందించి, నష్టపరిహారం పూర్తిగా చెల్లించకపోతే రోడ్డు పనులను ఆపి, పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని హెచ్చరిస్తున్నాం," అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బాధిత రైతులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సేవలో అగ్రగామి అధికార కర్మయోగి అవార్డు ఘనత అల్లూరి కలెక్టర్



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ప్రజా సేవలో అంకితభావం, పరిపాలనలో పారదర్శకత, ఆవిష్కరణాత్మక కార్యక్రమాల అమలు ద్వారా ఆదర్శంగా నిలుస్తున్న అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ కి విశిష్ట గౌరవం దక్కింది. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేయబడే అధికార కర్మయోగి ఉత్తమ ప్రదర్శన అవార్డు'కి ఆయన ఎంపిక కావడం జిల్లావాసుల గర్వకారణంగా మారింది.జిల్లా పరిపాలనలో పలు విభాగాల్లో దినేష్ కుమార్ చేపట్టిన వినూత్న చర్యలు, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో పాలన, విద్యా-ఆరోగ్య రంగాల బలోపేతం, పర్యావరణ పరిరక్షణ, పౌరసౌకర్యాల అభివృద్ధి వంటి రంగాల్లో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన వేడుకలో ఈ అవార్డును స్వీకరించిన దినేష్ కుమార్, "ఇది వ్యక్తిగత గౌరవం కంటే జిల్లా పరిపాలనలోని ప్రతి అధికారికి, సిబ్బందికి దక్కిన గుర్తింపు" అని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తన బృందం సహకారం, ప్రజల విశ్వాసమే ఈ విజయానికి ప్రేరణగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘనతకు జిల్లావాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. "ప్రజల కోసం నిరంతర కృషి చేసిన కలెక్టర్‌కు ఇంతటి గౌరవం లభించడం జిల్లా గర్వకారణం" అని అల్లూరు సీతారామరాజు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ" విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యానికి పునాది

**సామాన్యుడి అస్త్రం అల్లూరి జిల్లా :** శాస్త్ర చైతన్యానికి కొత్త దారులు ం "సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ" కార్యక్రమం ఘనంగా జరిగింది – శాస్త్ర పాఠాలతో సమాజ అభివృద్ధికి దారితీసే ప్రయత్నం జిల్లా సైన్స్ అధికారి, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తామరి, నాగేశ్వరరావు, అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (జీ.టి.డబ్ల్యూ.ఏ. హై స్కూల్ – బాలురు)లో "సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ (సైన్స్ ఫర్ బెటర్ సొసైటి.)" మరియు "సూకికత స్టోరే కాఫీ ఎవ్రీథింగ్ (సైంటిఫిక్ స్టోరేజ్– కాఫీ ఎవ్రీథింగ్,)" అనే శాస్త్రీయ అవగాహన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి టి. నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, సైన్స్ ప్రజావిజ్ఞానానికి సంబంధించిన ప్రత్యేక శిక్షణా మెటీరియల్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు శాస్త్రపరమైన అవగాహన కల్పిస్తూ వివిధ ప్రదర్శనలను ప్రారంభించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ, "సైన్స్ పాఠ్యాంశం మాత్రమే కాదు, జీవితంలోని ప్రతి రంగానికి మార్గదర్శక శక్తి. మన చుట్టూ ఉన్న ప్రతి చిన్న అంశంలోనూ శాస్త్రం దాగి ఉంది. దానిని అర్థం చేసుకోవడమే విద్యార్థి నిజమైన విజ్ఞానం" అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృష్టి, ఆవిష్కరణాత్మక ఆలోచన, ప్రయోగాత్మక నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలోని ప్రతి పాఠశాలలో సైన్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన మరింతగా మాట్లాడుతూ ం "ఖగోళ శాస్త్రం, భూగోళ శాస్త్రం, భౌతిక




శాస్త్రం, రసాయన శాస్త్రం వంటి విభాగాలపై విద్యార్థుల్లో ఆసక్తి కలిగించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యం. సైన్స్‌ని పుస్తకాలలో కాదు, ప్రాక్టికల్‌గా నేర్చుకుంటే మాత్రమే మన సమాజం అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీ. రామారావు, ఎస్.వి. ప్రసాద్, మరియు ఇతర బోధక సిబ్బంది విద్యార్థులకు వివిధ శాస్త్రీయ పరికరాల ప్రదర్శనలు చూపించారు. విద్యార్థులు కూడా "పర్యావరణ పరిరక్షణ", "శక్తి సంరక్షణ", "భూకంప నిరోధక నిర్మాణాలు" వంటి ప్రాజెక్టులను ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తక పరిధిని దాటి సైన్స్ ఆవిష్కరణలకు దారితీయగల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ ప్రాజెక్టు కింద జిల్లాలో జరుగుతున్న శాస్త్ర ప్రాచుర్య కార్యకలాపాల్లో భాగంగా నిర్వహించబడింది.

# మక్తల్ నియోజకవర్గంలోని సంగంబండ రిజర్వాయర్ లో చేపపిల్లలు విడుదల చేసి "ఉచిత చేప పిల్లల పంపిణీ'

**కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రులు దామోదర రాజనర్సింహ,వాకిటి శ్రీహరి**

**కార్యక్రమంలో లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ఉచిత చేప పిల్లల పంపిణీ**

**సామాన్యుడి అస్త్రం – షాద్ నగర్ :** మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతంగా చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేపపిల్లల పంపిణీకి ఎట్టకేలకు శ్రీకారం చుట్టింది. నేడు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల మంత్రి వాకిటి శ్రీహరి తన నియోజకవర్గంలోని సంగంబండ రిజర్వాయర్, మక్తల్ పెద్ద చెరువులో చేప పిల్లలను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 % రాయితీ తో ఈ పథకాన్ని అమలు చేస్తుంది.ఈ పథకం వల్ల రాష్ట్రంలో ప్రత్యక్షంగా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు, పరోక్షంగా మరో నాలుగు లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం 122.22 కోట్ల రూపాయల బడ్జెట్



కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,నారాయణ పేట్ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి,మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ బంద్ లో కరీంనగర్ బీసీ కులస్తులంతా పాల్గొనాలి





**బీసీల ఉద్యమాలన్నింటికీ బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది**

**సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్**

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్:** జమ్మికుంట పట్టణ ఎంపిఆర్ గార్డెన్లో సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ మాజీ ఎంపిటిసి తోట లక్ష్మణ్ లు మాట్లాడుతూ రేపు జరగబోయే బీసీ రిజర్వేషన్ తెలంగాణలో బిసి జేఏసీ ప్రకటనతో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయం అమలు కాకుండా జరుగుతున్న కుట్రలను నిరసనగా బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ బంద్ పాటించాలి. మొత్తం రిజర్వేషన్లు 50% దాటవద్దు అనే కుంటి సాకుతో బీసీలకు అన్యాయం చేస్తున్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీల మాదిరిగానే బీసీలు కూడా పేదరికంలో మగ్గుతున్నారు. సామాజిక వెనుకబాటుకు గురవుతున్నారు. అలాంటప్పుడు వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో తప్పు ఏమిటి? 10 శాతం జనాభా ఉన్న ఓసీలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించినప్పుడు అడ్డురాని 50% నిబంధన... బీసీల విషయంలో ఎందుకు వస్తుంది? మొత్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జరిగే అన్ని పోరాటాలకు అన్ని కుల సంఘం అండగా ఉంటుంది. 18 జరిగే రాష్ట్ర బంద్ లో అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బీసీ కులాలు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద– సామాజిక సేవ కార్యకర్తలు, వివిధ సంఘాల్లో పనిచేస్తున్న నాయకులు ఈ బంద్ లో పాల్గొని బీసీ ఉద్యమాలకు అండగా నిలవాలని మనవి చేస్తున్నాను. రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే బీసీ ఉద్యమాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఒక ప్రధాన పాత్ర పోషించబోతుందనే విషయాన్ని కూడా మీకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పొనగంటి సంపత్. బొద్దుల రవీందర్. తోట లక్ష్మణ్. సైదాబాద్ మాజీ సర్పంచ్ రాజారాం మడిపల్లి మాజీ సర్పంచి పరశురాములు గౌడ్ యోబుసి కౌశిక్ . దయ్యాల శ్రీనివాస్.ఆకుల నారాయణ. పొనగంటి సందీప్. పొనగంటి శ్రీధర్. నీరటీ సతీష్. మొగిలి. పనికర్ రమేష్ పొనగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

బీసీ సంఘాలు రేపు తలపెట్టిన బీసీ బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సూచించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రేపు (అక్టోబర్ 18)న బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో డీజీపీ పలు సూచనలు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. బంద్ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ పేర్కొన్నారు.

**బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

బీసీ సంఘాలు తలపెట్టిన బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో అపాయింట్‌మెంట్ ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం

**పోలింగ్ బూత్ 279,282, ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**




**సామాన్యుడి అస్త్రం – షాద్ నగర్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాగంటి సునీత గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్లోని 279, 282 భూత్ లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రచార సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీతోనే నగర అభివృద్ధి సాధ్యమని కారు గుర్తుకి ఓటు వేసి మాగంటి సున్నిత గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో బూత్ స్థానిక నాయకులు నాగమణి ఉమా, రాణి,అవినాష్ మారుతీ,279,282ఇన్చార్జులు పిఎన్ గౌడ్, మహిపాల్, సాయి, ప్రవీణ్, జ్ఞానేశ్వర్,గౌస్,ప్రశాంత్, మహేష్, కిషోర్, షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ మహాదేవపూర్ రవీందర్ రెడ్డి, చెరుకుపల్లి సర్పంచ్ ప్రేమ్ కుమార్,నరసప్పగూడ ఉపసర్పంచ్ శేఖర్,యువ నాయకులుదినేష్, సుధీర్, మధు, సురేందర్,పెరుమల్ రెడ్డి, ప్రవీణ్,క్రిష్ణ,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి బీసీల జేఏసీ బంద్ కు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

**ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్**

**ఈ నెల18వ తేదీన తెలంగాణ బంద్ ను విజయవంతం చేద్దాం**



**సామాన్యుడి అస్త్రం – షాద్ నగర్ :** స్థానిక సంస్థల ఎన్నికలలో చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను విధిగా నిర్వహించాలని,బీసీ జేఏసీ ల పిలుపు మేరకు 18న రాష్ట్ర వ్యాప్త బంద్ కార్యక్రమానికి అన్ని కుల సంఘాలతో పాటు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతున్నాం. అన్ని విద్యా సంస్థలు, కిరణం షాప్ లు, బస్సులు, ఆటోలు అన్ని ప్రైవేటు వాహనాలు, వాణిజ్య సంస్థలు, హోటళ్ళు సినిమా హాల్ లు పెట్రోల్ పంపు లు బంద్ ను పాటించాలి విజ్ఞప్తి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అన్ని బంద్ చేసి షాద్ నగర్ తాలూకా లో బంద్ ను సంపూర్ణంగా పాటించి విజయవంతం చేయవలసింది గా కోరుతున్నామని అన్నారు..

## జాతీయ బీసీ సేన మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో..

**42% రిజర్వేషన్ కోసంవిద్యార్థులు మేము సైతం..**

**ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత..**

**జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ జిల్లాఅధ్యక్షులు సదర్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్..**




**సామాన్యుడి అస్త్రం – షాద్ నగర్ :** జాతీయ బీసీ సేన ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో42% రిజర్వేషన్ కోసం మద్దతు తెలిపిన విద్యార్థులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు ర్యాలీగా బయలుదేరడం జరిగింది అక్కడ ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారీ ఎత్తున బీసీ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు తంగేడుపల్లి శంకర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ కార్యవర్గ సభ్యులు చెన్న బాలరాజ్ ప్యా ట శ్రీకాంత్ షాబాద్ మండల అధ్యక్షులు దయాకర్ చారి యువజన అధ్యక్షులు అజయ్ యాదవ్ మల్లేష్ సందీప్ పాల్గొనడం జరిగింది..

## యువసత్తా లక్ష్మణ్ త్వరగా కోలుకోవాలి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఆదిత్య న్యూరో ఆసుపత్రిలో లక్ష్మణ్ కు ఎమ్మెల్యే, పలువురి పరామర్శ**



**సామాన్యుడి అస్త్రం – షాద్ నగర్ :** షాద్ నగర్ యువసత యూత్ కన్వీనర్ లక్ష్మణ్ కుమార్ న్యూరో సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆయనను ఆసుపత్రిలో పరామర్శించారు. లక్ష్మణ్ కుమార్ కు బ్రెయిన్ స్ట్రోక్ కు సంబంధించి ఆసుపత్రి వైద్య వర్గాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న వయసులో ఎంతో కష్టపడి ప్రజా ఉద్యమకారుడుగా ముఖ్యంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకొనడంలో లక్ష్మణ్ కుమార్ సత్తా వేరేనని అలాంటి వ్యక్తి ఇప్పుడు ఆపదలో ఉన్నాడని తెలియడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. లక్ష్మణ్ కుమార్ కు ప్రభుత్వం తరఫున అదే విధంగా తాను కూడా పూర్తి సహాయ సహకారాలు అందించి అతను ఆరోగ్యంగా ఉండేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. స్థానిక వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. ఇలాంటి ప్రమాదం లేదని త్వరలోనే కోలుకుంటారని ఆసుపత్రి వైద్యులు చెప్పారు. ఏదన్నా వైద్య సాయం ఇతర విషయాల పరంగా ఏ అవసరం వచ్చిన తనని సంప్రదించాలని ఆసుపత్రి వర్గాలను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు జంగా నరసింహా యాదవ్, చెంది తిరుపతి రెడ్డి బాలరాజు గౌడ్ కేకే కృష్ణ, పురుషోత్తం రెడ్డి, సుదర్శన్ గౌడ్, ముబారక్ అలీ ఖాన్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు..

# ఏం సాధించారని విజయోత్సవాలు!

**హైదరాబాద్ :** ఏం సాధించామని కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలకు సిద్ధమవుతుంది..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. ఈ 23 నెలల పాలనలో ఏం సాధించారు అని విజయోత్సవాలు జరుపుతారు అని నిలదీశారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ విజయోత్సవ కార్యక్రమాలు నడుపుతారంటా.. ఎందుకు నాయన తుపాకులు పెట్టి వసూళ్లు బాగా చేసినందుకా? కమిషన్ల కోసం క్యాబినెట్‌లో గల్లాలు పట్టుకొని కొట్టుకున్నందుకా? మంత్రుల మధ్య తగాదాలు జరుగుతున్నందుకా? ఏం సాధించామని కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలకు సిద్ధమవుతుంది..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

ఆరు గ్యారెంటీలు, 420 హామీలను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కింది. అవ్వాతాతలకు పెన్షన్ ఇవ్వకుండా మోసం చేసినందుకు విజయోత్సవాలు జరుపుతారా..? నెలకు రూ. 2500 ఇస్తారేమోనని మహిళలు ఎదురు చూశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయని వర్గం లేదు. రైతుబంధు ఇవ్వనందుకు, రుణమాఫీ చేయనందుకు ఉత్సవాలు జరుపుతారా..? గురుకులాల్లో పిల్లలు పిట్టల్లా రాలుతున్నందుకు ఉత్సవాలు జరుపుతారా..? నిరుద్యోగులకు నోటిఫికేషన్లు ఇవ్వనందుకు ఉత్సవాలు జరుపుతారా..? అని హరీశ్‌రావు నిలదీశారు. పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వేత్తలకు, సినిమా పెద్దలకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, పేదలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ప్రభుత్వం



మిమ్మల్ని ఇబ్బంది పెడితే మా దృష్టికి తీసుకురండి.. మేము కాపాడుతాం. మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయని హరీశ్‌రావు అన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి కాకీ బుక్‌లో మంత్రులకు రూల్స్ వేరేలా ఉన్నాయా? టెండర్లు వేయొద్దని మంత్రులు బెదిరిస్తుంటే.. ముఖ్యమంత్రి సన్నిహితులు తుపాకులు పట్టుకొని తిరుగుతుంటే వారి మీద కేసు లేదు. ఒక ట్వీట్‌ను రీట్వీట్ చేస్తే కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారు అని హరీష్ రావు తెలిపారు.

**కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు : హరీశ్‌రావు**

కాంట్రాక్టుల్లో వాటాల కోసమే కాంగ్రెస్ నేతల మధ్య తగాదాలు ఏర్పడుతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కమీషన్ల కోసం ఒకరు, కాంట్రాక్టుల కోసం ఒకరు, వాటాల కోసం ఒకరు, అక్రమ వసూళ్ల కోసం, కబ్జాల కోసం ఒకరు అని వర్గాలుగా విడిపోయారు. ఇవాళ కేబినెట్ మీటింగ్ దండుపాళ్యం ముఠా లాగా అయిపోయింది అని హరీశ్‌రావు విమర్శించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి ఈ ఏడాది అతి తక్కువ పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చాయి. వ్యాపారవేత్తలకు తుపాకులు ఎక్కుపెట్టి బెదిరించి వసూలు చేస్తున్న సంస్కృతి కాంగ్రెస్ పార్టీది. ఇది మేం చేస్తున్న ఆరోపణలు కాదు.. స్వయంగా ఒక మంత్రి కుమార్తె చెప్పిన వాస్తవం. హోం శాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉంటే నిష్పాక్షిక దర్యాప్తు ఎలా జరుగుతుంది..? మంత్రుల మధ్య తగాదాలు పెరిగిపోయి.. రాష్ట్రం పరువు బజారున పడేస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ తన పాలనలో కేంద్రంతో కొట్లాడి నీళ్ల వాటా, నిధుల వాటా సాధించారు. కేసీఆర్ హయాంలో పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ ఉండేది. టెక్ మహేంద్ర సీఈఓ వచ్చినప్పుడు వర్షం పడుతుంటే తానే గొడుగు పట్టి వ్యాపారవేత్తలను ఆహ్వానించిన సంస్కృతి మాది.. తుపాకులు పెట్టి వసూళ్ళు చేస్తున్న సంస్కృతి మీది. రేవంత్ రెడ్డి ఇవాళ తెలంగాణలోకి గన్ కల్చర్ తీసుకువచ్చాడు.. అందుకే ఇవాళ రాష్ట్రానికి పెట్టుబడులు తగ్గిపోయాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రులు వాటాల కోసం కొట్టుకుంటుంటే సీఎం చోద్యం చేస్తున్నారు. ముఠా పంచాయితీలు తెంపుకోవడానికి నిన్న కేబినెట్ మీటింగ్ పెట్టుకున్నారు. ఎవరికి అందినకాడికి వారు దోచుకుంటున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# కొండా పదవికి ఎసరు

**హైదరాబాద్ :** కొండా సురేఖ మంత్రిపదవికి ఎసరు వచ్చింది. ఆమెను తప్పించేందుకు రంగం సిద్ధమైనట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులపై ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలతోపాటు కొండ సురేఖ కూడా సన్నిహితుల వద్ద ఇలాంటి కామెంట్స్ చేసినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా మొదటి నుంచి ఆమె వివాదాల్లో ఇరుక్కోవడం తర్వాత ప్రభుత్వం వాటిని సమర్థించుకోవడం సాధారణంగా మారింది. ఇప్పటి వరకు ఎక్కువ వివాదాల్లో ఇరుక్కున్న మంత్రిగా కొండా సురేఖ పేరు పొందారు. కేటీఆర్, నాగార్జున ఫ్యామిలీ ఇష్యూలపై మాట్లాడటం, తర్వాత ఓ ప్రైవేటు పార్టీలో మందు గురించి మాట్లాడటం, తోటి మంత్రులతో గిల్లికజ్జాలు, ఇలా వివిధ రకాలైన వివాదాల్లో ఇరుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు వెలుగు చూసిన వివాదం మరింత రచ్చకెక్కింది. ఏకంగా ఓ కంపెనీ ప్రతినిధులను గన్‌తో బెదిరించిన వ్యక్తికి వంతపాడుతూ కాపాడే ప్రయత్నం చేయడంతో ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. మొదటి నుంచి వివాదాల మంత్రిగా ఉన్న కొండా సురేఖపై మొత్తం మంత్రిమండలే గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే దీనిపై అధినాయకత్వానికి ఫిర్యాదు చేసి తప్పించాలని చూస్తున్నారు. బుధవారం నుంచి ఓఎస్డీ చుట్టూ రాజుకున్న వివాదంలో ఆమె కుమార్తె చేసిన కామెంట్స్ మరింత కాక రేపాయి. ఏకంగా టెండర్ల పేర్లతో, సెటిల్మెంట్ల



పేర్లతో దోపిడీ జరుగుతుంది అని సిట్టింగ్ మినిస్టర్ కూతురే కామెంట్స్ చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. సీఎం అనుచరుడు రోహిణ్ రెడ్డి దందాలు చేస్తున్నారని, సీఎం బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి గురించి, రేవంత్ అంతర్గత విషయాలపై సుస్మిత బహిరంగంగా మీడియా ముందు విమర్శలు చేశారు. వీటన్నింటిపై గుర్రుగా ముఖ్యమంత్రి ఇంకా కొండా సురేఖను కొనసాగిస్తే వాటికి సమ్మతించినట్టు అవుతుందని భావిస్తున్నారట. అందుకే ఆమెను తప్పించేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. మేడారం పనుల టెండర్లతో మొదలైన వివాదం ఇప్పుడు మరింత పీక్స్ వెళ్లింది. అప్పటి నుంచి ముఖ్యమంత్రి మీటింగ్స్‌కు కొండా సురేఖ దూరంగా ఉంటున్నారు. ఇవాళ కేబినెట్‌కు వస్తారో రారో కూడా తెలియడం లేదు. అందుకే ఇంత గ్యాప్ వచ్చిన తర్వాత టీంగా పని చేయడం కష్టమని సీఎం సన్నిహతులు చెబుతున్నారు. కొండా సురేఖను తప్పించేందుకు అధిష్ఠానం ఓకే చెబుతుందా లేదా అన్నది మాత్రం అనుమానంగా ఉంది. అసలే బీసీల కోసం పోరాడుతున్న పార్టీగా ఎస్టాబ్లిష్ అవుతున్నారు. ఈ టైంలో ఓ బీసీ మహిళను తప్పిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయనేది బేరీజు వేసుకుంటున్నారు. దీనికి కౌంటర్‌గా ఏం చేయాలనే విషయంపై చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అసలే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, మరోవైపు లోకల్ బాడీ ఎన్నికల వేళ కొండా సురేఖపై తీసుకునే నిర్ణయం పార్టీకి ఇబ్బంది లేకుండా ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. అసలే కోర్టు వివాదాలతో బీసీ సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు నిరసనలు చేపడుతున్నారు. ఈ టైంలో ఈ నిర్ణయం తీసుకుంటే వచ్చే పరిణామాలపై సమాలోచనలు జరుపుతున్నారు. సురేఖతో పార్టీ పెద్దలు మాట్లాడి ఆమెకు స్వతహాగా తప్పుకునేలా కూడా ఒప్పించే ఛాన్స్ ఉందని అంటున్నారు. తనపై తన అనుచరులపై ఆరోపణలు వచ్చినందుకు అవి నిర్ధారణ అయ్యే వరకు పదవికి దూరంగా ఉంటానని చెప్పే ఆస్కారం లేకపోలేదని, దీని వల్ల రెండు వర్గాలను కూల్ చేసినట్టు అవుతుందని కూడా పార్టీలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది.


# మళ్లీ కరీంనగర్‌లో వర్గపోరు

**కరీంనగర్ :** కరీంనగర్‌లో కాషాయ కుంపటి ? బండి వర్సెస్ ఈటల వర్గపోరు మళ్లీ రగిలింది.హుజురాబాద్ నియోజక వర్గం చుట్టూ కాషాయ రగడ స్థానిక ఎన్నికల్లో బీఫాం ఇష్యూనే రచ్చకు కారణమా..? గతంలో బండిపై పరోక్షంగా ఈటల ఘాటు వ్యాఖ్యలు హుజురాబాద్‌లో ప్రెస్‌మీట్ తర్వాత రాజుకున్న మంటలు తెలంగాణ బీజేపీలో కీలక నేతల మధ్య ఆధిపత్య పోరు మళ్లీ రగులుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గం.. ఎంపీ ఈటల రాజేందర్ మధ్య విభేదాలు మరోమారు బయటపడ్డాయి. హుజురాబాద్ పార్టీ నేతల విషయంపై మొదలైన వివాదం రోజురోజుకూ మరింత ముదురుతోంది. హుజురాబాద్‌లో ఆధిపత్యాన్ని నిరూపించుకునే ప్రయత్నంలో ఈటల మాటాల తూటాలు పేలుస్తుంటే.. బండి వర్గం అంతే ధీటుగా కౌంటర్ అటాక్ చేస్తోంది. గతంలోనూ ఈటల, బండి మధ్య పేర్లు ప్రస్తావించకుండా డైలాగ్ వార్ నడిచింది. ఓవైపు రిజర్వేషన్ల పంచాయితీ తేలక.. స్థానిక ఎన్నికలు వాయిదా పడగా.. బండి వర్సెస్ ఈటల వర్గాల తాజా పంచాయితీ పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఇంతకీ ఆ రెండు వర్గాల మధ్య తాజా పొలిటికల్ పంచ్‌లకు రీజనేంటి.. నిన్న, మొన్నటి వరకు స్థానికంగా ఉండే నాయకుల్లో కనిపించిన విభేదాలు ఇప్పుడు నేరుగా ముఖ్య నాయకుల మాటలతో మరింత రంజుగా మారిపోయాయా..? తాజా పరిణామాలు పరిశీలిస్తే అవుననే సమాధానం వస్తోందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుజూరాబాద్ నియోజవర్గంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఇన్నేళ్లుగా హుజూరాబాద్ వైపు కన్నెత్తి చూడని ఈటల రాజేందర్.. ఈమధ్య ఉన్నట్టుండీ రావడం.. అందులోనూ బీజేపీ శ్రేణులను, తన అనుచరులను ప్రేమగా పలకరించడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈటల హుజూరాబాద్ నుంచి మల్కాజిగిరి మకాం మార్చడంతో.. ఆయన ఫాలోయర్స్.. అయోమయంలో పడ్డారు. కారు దిగిన ఆయన కమలదళంలో చేరడంతో.. అప్పటి వరకు ఉన్న అనుచరులకు బీజేపీలో అంతగా ప్రాధాన్యత లేదన్న వాదన లేకపోలేదు. ఈటల మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు సరే.. మా సంగతేంటంటూ ఆయన అనుచరులు ఆవేదన చెందుతున్నారట. ఈటల హుజూరాబాద్ రారు.. ఇక్కడి బీజేపీ



నాయకులు తమను కలుపుకునిపోరు.. అంటూ వాపోతున్నారట. ఈ నేపథ్యంలో తనను నమ్ముకున్న కేడర్‌కు భరోసా ఇచ్చేందుకు ఈటల తాజాగా హుజురాబాద్ బాట పట్టారు. వరుస పర్యటనలు చేస్తూ అనుచరులకు నేనున్నానంటూ అభయం ఇస్తున్నారు.. తన అనుచరులకు భరోసా ఇవ్వడం అంతా బాగానే ఉన్నా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ బీజేపీ అభ్యర్థులకు బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల చేసిన కామెంట్ ఇప్పుడు అగ్గికి ఆజ్యం పోసినట్టయ్యిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలే బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య కోల్డ్ వార్ కంటిన్యూ అవుతోందన్న ప్రచారం ఉంది. అలాంటిది ఇప్పుడు ఏకంగా బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ సెగ్మెంట్‌కే వచ్చి.. కరీంనగర్ పార్లమెంట్‌లోఉండే హుజూరాబాద్‌లో పార్టీ బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల అనడం రచ్చగా మారిపో యిందట. పైగా ఆ మాటలన్న ఈటలను.. బండి సంజయ్ ఈపాటికే సర్వే చేయించారు కదా.. అని జర్నలిస్టులు అడిగితే..” నేనిక్కడ ఇరవై ఐదేళ్ల నుంచి లీడర్‌ని..” అంటూ బండికి తన మార్క్ కౌంటర్ వేశారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు కరీంనగర్ బీజేపీలో కొత్త పంచాయితీకి తెరలేపిందన్న చర్చ జోరందుకుంది ఈటల కామెంట్స్‌కు బండి సంజయ్ వర్గం నుంచి కౌంటర్ అటాక్ కూడా వచ్చిందట.”బీఫాంలు ఇచ్చేది వ్యక్తులు కాదు.. బీజేపీ అధిష్టానం” అని స్పష్టం చేస్తోందట బండి వర్గం. గ్రూపులు కట్టి, వర్గాలు విడిపోయేవారి మాట వినే సాంప్రదాయం బీజేపీలో లేదంటూ కూడా కుండబద్దలు కొట్టారు. నిజానికి హై కోర్ట్ స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయి. ఆ తరవాత హుజురబాద్‌లో ఈటల చేసిన ఈ వ్యాఖ్యలు ఇలా దుమారం రేపుతున్నాయి. అంతా సిద్దమైనప్పటికీ.. ఎన్నికలు ఆగిపోవడంతో స్దానిక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా బండి వర్సెస్ ఈటల వర్గాల పంచాయితీ.. కరీంనగర్ జిల్లాలో కొత్త పొలిటికల్ హీట్ పెంచిందటవచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో.. ఎవరు ఓడుతారో..? అనే అంశం కంటే .. ఈటల వర్గానికి బీఫాములు వస్తాయా..? లేదంటే బండి సంజయ్ వర్గానికి దక్కుతాయా..? అనే ఆసక్తికర చర్చ మొదలైంది. ఎన్నికల హడావుడికి ప్రస్తుతం బ్రేక్ పడినప్పటికీ, ఈ రెండు వర్గాల మధ్య మొదలైన రగడ.. మరింత హీట్ పెంచుతోందట. మరి హుజూరాబాద్‌లో బీజేపీ టికెట్లు తమ వారికి ఇప్పించుకుని ఈటల పైచేయి సాధిస్తారా..? లేదంటే పార్టీ కోసం పని చేసినవారికి టికెట్లు అంటూ చెబుతున్న సంజయ్ వర్గం.. పైచేయి సాధిస్తుందా..? అనేది చూడాలి. అసలు స్థానిక సంస్థల ఎన్నికల కంటే బండి వర్సెస్ ఈటల వర్గాల అంశమే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారిందట.

## బంద్ కు వాణిజ్య వ్యాపారస్తులు సహకరించాలి



**సామాన్యుడి అస్త్రం పెద్దపల్లి :** జిల్లా సెంటినరీకాలనీ తో పాటు అన్ని గ్రామాలలో శనివారం జరగబోయే బీసీ రిజర్వేషన్ల కోసం బంద్ నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ సహకరించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సాకేత్ ఇజ్జగిరి మరియు బిఆర్ఎస్ యువజన నాయకులు అమ్ముల కృష్ణ, ఇజ్జగిరి సాయి వరుణ్, ఏరువ శివకృష్ణ కోరారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం సెంటినరీ కాలనీలోని ప్రతి దుకాణం కు వెళ్లి బంద్ గురించి వ్యాపారస్తులకు తెలియజేశారు. 42% బీసీ రిజర్వేషన్లు వచ్చేవరకు న్యాయపోరాటం తప్పదని దీనికి వ్యాపారస్తులు మద్దతు కావలని వారు కోరారు.

## ఈనెల 18 న బంద్ ను విజయవంతం చేయాలని జనగామ బీసీ జెఎసి బైక్ ర్యాలీ



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలో బీసీ జెఎసి బైక్ ర్యాలీ నిర్వహించింది. ఈనెల 18 న రాష్ట్ర వ్యాప్త బీసీ జెఎసి బంద్ ను జనగామ జిల్లాలో విజయవంతం చేయాలని జనగామ జిల్లా బీసీ జెఎసి బైక్ ర్యాలీ నిర్వహించి ఈనెల 18 న బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు మంగళంపల్లి రాజు,దూడల సిద్దయ్య గౌడ్, జయ మల్లేశం, పండుగ హరీష్ ముదిరాజ్, చౌదరిపల్లి శేఖర్, కొత్తపల్లి అభిలాష్, గడ్డం కృష్ణ, మేకల సమ్మయ్య, కాగితాల అజయ్, చిక్కుడు నాగేష్, దాసరి అశోక్, ప్రశాంత్ యాదవ్, కొలిపాక నర్సింహులు, చెవ్వ శివకుమార్, చాకలి కర్నాకర్, బైరు బాబు, జి కృష్ణ, పెట్లోజు సోమేశ్వర్, నరసింహ చారి, కొమురయ్య మరియు కుల సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు?

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ నెల 9 న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వులు జారీ చేయగా.. నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. నిన్న సుప్రీం కోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. ఫ్రెష్ గా రిజర్వేషన్ లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుంది. రెండు వారాల సమయం కావాలంటూ కోర్టును స్టేట్ ఎలక్షన్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దీంతో తదుపరి విచారణ రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

## బంద్‌కు ప్రధాన కారణం బీజేపీనే

-మొదటిపేజీ తరువాయి

పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టకపోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా రేపు బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

**సింగరేణి కార్మికుల బోనస్‌పై**

కాగా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు

## నర్సరీ స్కూళ్లపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీకి రూ. 100 కోట్ల చొప్పున, మిగతా వర్సిటీలకు రూ. 35 కోట్ల చొప్పున బడ్జెట్ కేటాయింపులు చేసినా ఇప్పటికీ నిధులివ్వలేదని పేర్కొన్నారు.


దీనివల్ల వర్సిటీల్లో కొత్త కార్యక్రమాలు చేపట్టే అవకాశం లేకుండా పోతోందని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం.. ప్రస్తుతానికి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కొంటున్నందున

## మాస్ జాతరతో రవితేజ మిషన్ స్టార్ట్

### వరుగా నాలుగు డిఫరెంట్ జానర్లతో అలరించే ప్రయత్నం



మాస్ మహారాజా రవితేజ మళ్లీ మాస్ ట్రాక్‌లోకి రావడానికి సిద్ధమయ్యాడు. ఈ నెల అక్టోబర్ 31న విడుదల కానున్న ఆయన 75వ చిత్రం 'మాస్ జాతర' తర్వాత వరుసగా మూడు కొత్త సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఒక్కో సినిమా వేర్వేరు జానర్‌లో ఉండటంతో, ఈసారి రవితేజ కెరీర్‌ను రీబూట్ చేసే సిరీస్ ఇదే అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. 'ధమాకా' తర్వాత మరోసారి శ్రీలీలతో జోడీ కట్టిన రవితేజ, ఈసారి కూడా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి రెడీ అవుతున్నారు. భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్లు మంచి రెస్పాన్స్ అందుకుంటున్నాయి. రవితేజ మార్క్ మాస్ యాక్షన్, ఎనర్జీతో కూడిన ఎంటర్‌టైనర్‌గా ఇది నిలిచే అవకాశం ఉంది. 'నేను శైలజ', 'రెడ్' వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న కిశోర్ తిరుమల దర్శకత్వంలో రవితేజ నటిస్తున్న 76వ సినిమా 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఇందులో ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. స్పెయిన్‌లో షూటింగ్ జరుగుతున్న ఈ చిత్రానికి మొదట 'అనార్కలి' అనే టైటిల్ పరిశీలించగా, చివరికి ఈ పేరునే ఫైనల్ చేసినట్లు సమాచారం. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా సంక్రాంతి 2026లో విడుదల కానుంది. 77వ ప్రాజెక్ట్ కోసం రవితేజ 'నిన్ను కోరి', 'మజిలీ', 'ఖుషీ' దర్శకుడు శివ నిర్వాణతో జట్టుకట్టనున్నారు. ఇది ఓ థ్రిల్లర్ డ్రామా జానర్‌లో తెరకెక్కనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రవితేజ తన వయసుకు తగ్గ సీరియస్, ఇంటెన్స్ పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం.



## కొత్త దర్శకుడితో విక్రమ్ సినిమా ప్లాన్



పాత్రల్లో పరకాయ ప్రవేశం చేసే అతికొద్ది మంది కథానాయకులలో నటుడు విక్రమ్ ఒకరు. ఈయన జయాపజయాలకు అతీతుడనే చెప్పాలి. విక్రమ్ చిత్రం వస్తుందంటేనే అభిమానుల్లో అంచనాలు వేరే లెవెల్‌లో ఉంటాయి. ఈయన ఇటీవల హీరోగా నటించిన వీర ధీర సూరన్ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. ముఖ్యంగా విక్రమ్ నటన, శారీరక భాషకు ప్రశంసలు లభించాయి. తదుపరి రెండు మూడు చిత్రాల్లో విక్రమ్ నటించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అవన్నీ చర్చల దశలో ఉన్నాయి. కాగా ప్రస్తుతం శాంతి టాకీస్ సంస్థ నిర్మిస్తున్న చిత్రంలో నటించడానికి సిద్ధం అవుతున్నారని సమాచారం. కాగా తాజాగా విక్రమ్ మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. యువ దర్శకుడు విష్ణు ఎడవన్ దర్శకత్వంలో విక్రమ్ హీరోగా నటించనున్నారు. ప్రస్తుతం నయనతార, కెవిన్ కలిసి నటిస్తున్న హాయ్ చిత్రం ద్వారా విష్ణు ఎడవన్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. దీన్ని జి.స్టూడియోస్, లలిత్ కుమార్, దర్శకుడు విఘ్నేష్ శివన్ కలిసి నిర్మిస్తున్నారు. కాగా ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలు తుది దశకు చేరుకున్నాయి. తదుపరి విక్రమ్ హీరోగా చిత్రం చేయడానికి సిద్ధం అవుతున్నట్లు తాజా సమాచారం. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతాన్ని అందించనున్నట్లు తెలిసింది. ఈ చిత్రాన్ని వేల్స్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై ఐసరి కె.గణేశ్ నిర్మించనున్నట్లు సమాచారం. హాయ్ చిత్రాన్ని పూర్తి చేసిన తరువాత విక్రమ్ హీరోగా నటించే చిత్రానికి విష్ణు ఎడవన్ దర్శకత్వం వహించనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.

## జటాధర ట్రైలర్.. భయపెడుతోన్న ధన పిశాచి!

టాలీవుడ్ యంగ్ హీరో సుధీర్ బాబు లేటెస్ట్ మూవీ 'జటాధర'. డివోషనల్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా కూడా నటిస్తోంది. ఇప్పటికే టీజర్ రిలీజ్ చేసిన మేకర్స్.. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. ప్రిన్స్ మహేశ్ బాబు చేతుల మీదుగా ట్రైలర్ రిలీజైంది. కాగా.. ఈ సినిమాకు వెంకటేశ్ కల్యాణ్– అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తుండగా.. జీ స్టూడియోస్–ప్రేరణ అరోరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ భాషల్లో నవంబర్ 7న రిలీజ్ చేయనున్నారు. 'పూర్వం ధనాన్ని దాచిపెట్టి... మంత్రాలతో బంధనాలు వేసేవాడు' అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇవాళ విడుదలైన ట్రైలర్ చూస్తే.. ఈ కథను ధనపిశాచి అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ట్రైలర్‌లో సోనాక్షి సిన్హా ధనపిశాచి పాత్రలో విశ్వరూపం చూపించింది. నమ్రతా సిస్టర్ శిల్పా శిరోద్కర్ సీన్స్ ఈ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ సినిమా కథేంటో ట్రైలర్ చూస్తేనే ప్రేక్షకులను తెలిసిపోతోంది.

# తొక్కిసలాటతో అంతా తలకిందులు.. అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ?



ఐపీఎల్‌లో సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ 18వ సీజన్‌లో ట్రోఫీని ముద్దాడింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇక ఐపీఎల్‌లో ఆర్సీబీ శకం మొదలైందని అభిమానులు సంబుం పడుతున్న వేళ.. ఫ్రాంచైజీని అమ్మేయాలని యాజమాన్యం భావిస్తోంది. మంచి ధర పలికితే ఏమాత్రం ఆలోచించకుండా బెంగళూరు జట్టును వదిలించుకోవాలని అనుకుంటోంది డియాగియో గ్రేట్ బ్రిటన్ సంస్థ. ఈ మధ్యం కంపెనీకి చెందిన వాటాదారులు ఐపీఎల్‌లో జట్టును కొనసాగించేం దుకు అయిష్టత చూపిస్తున్నారట. అందుకే.. ఆర్సీబీని అమ్మేయడమే మంచిదని సంస్థ ఆలోచిస్తోంది. అయితే.. చిన్నస్వామి తొక్కిసలాట, పోలీస్ కేసు తదనంతర పరిణామాల నేపథ్యంలో కొత్తవాళ్లకు జట్టును అప్పగించేం దుకు ఆర్సీబీ యాజమాన్యం సిద్ధపడుతోంది. విరాట్ కోహ్లీ వంటి స్టార్ ఆటగాడు ఉన్న ఆర్సీబీ మార్కెట్ విలువ భారీగానే ఉంది. 'ఐపీఎల్ విజేత' అనే ట్యాగూ ఉండడంతో రూ.1.75లక్ష కోట్లకు ఫ్రాంచైజీని అమ్మాలని డియాగియో గ్రేట్ బ్రిటన్ కంపెనీ పావులు కదుపుతోంది. వామ్మో.. అంత రేటా? అని ఆశ్చర్యపోతున్నారంతా. అయినా సరే ఆర్సీబీని కొనేందుకు ఆరు సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. భారత్‌కు చెందిన నాలుగు కంపెనీలతో పాటు అమెరికాకు సంబంధించిన రెండు సంస్థలు కూడా డియాగియో యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం 'అదార్ పూనావాలా' (సీరమ్ ఇనిస్టిట్యూట్), జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ అధినేత పార్థ్ జిందాల్, అదానీ గ్రూప్ యాజమాన్యం రేసులో ఉన్నాయని తెలుస్తోంది. ఐపీఎల్ జట్టును హస్తగతం చేసుకోవాలని పూనావాలా ఫ్యామిలీకి ఎప్పటినుంచో ఉంది.

2010లో ఆదార్స్ తండ్రి సైరస్ జట్టును కొనేందుకు ఇన్విటేషన్ టు టెండర్ కూడా వేశాడు. కానీ, సహారా గ్రూప్, రెండెజ్‌వస్ స్పోర్ట్స్ బిడ్స్ దక్కించుకున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలో సగం వాటా కలిగిన పార్థ్ జిందాల్ సొంతగా ఒక జట్టుకు బాస్ అవ్వాలనుకుంటున్నాడు. అందుకే.. ఆయన ఆర్సీబీని కొనేందుకు ఆసక్తి చూపిస్తున్నాడు. అదానీ గ్రూప్ కూడా తమకు ఒక ఐపీఎల్ టీమ్ ఉండాలని అనుకుంటోంది. 2022లో బీసీసీఐ కొత్తగా గుజరాత్ టైటాన్స్ లక్నో సూపర్ జెయింట్స్ అనే రెండు ఫ్రాంచైజీలను ప్రకటించింది. అప్పుడు అదానీ గ్రూప్ టైటాన్స్‌ను దక్కించుకునేందుకు గట్టి ప్రయత్నమే చేసింది.

### 11 మంది మరణించగా..

ఐపీఎల్‌లో భారీగా అభిమానగణం కలిగిన ఆర్సీబీ పంతొమ్మిదో సీజన్‌తో తమ ట్రోఫీ కలను సాకారం చేసుకుంది. అందని ద్రాక్షను పట్టేసిన సంతోషాన్ని అభిమానులతో పంచుకోవాలని ఘనంగా విక్టరీ పరేడ్ నిర్వహించాలనుకుంది కానీ, చిన్నస్వామి స్టేడియానికి ఫ్యాన్స్ భారీగా పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. 11 మంది మరణించగా.. 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకరమైన ఘటనతో ఆర్సీబీ యాజమాన్యం అప్రతిష్టపాలైంది. కనీస భద్రతా జాగ్రత్తలు తీసుకోకుండా విజయయాత్రకు సిద్ధమవ్వడంతో పోలీసు కేసు.. ఆపై చిన్నస్వామి స్టేడియంపై ఆంక్షలు విధించింది కోర్టు. అంతే.. పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. అప్పటి నుంచి ఇప్పటివరకూ ఆ మైదానంలో ఒక్కటంటే ఒక్క మ్యాచ్ కూడా జరుగలేదు. అందుకే.. ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముందే ఆర్సీబీని అమ్మేసి.. చేతులు దులిపేసుకోవాలని అనుకుంటోంది డియాగియో గ్రేట్ బ్రిటన్ కంపెనీ.

## శ్రీలంక పాలిట విలన్‌లా వరుణుడు.. వరుసగా మూడో మ్యాచ్ రద్దయ్యేనా?



స్వదేశంలో జరుగుతున్న వన్డే వరల్డ్ కప్‌లో శ్రీలంకకు బోణీ కష్టాలు తప్పడం లేదు. సొంతగడ్డపై అదరగొడుతూ పాయింట్ల ఖాతా తెరవాలనుకుంటున్న లంకను వరుణుడు వెంటాడుతున్నాడు. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో జరిగాల్సిన మ్యాచ్‌లు వాన కారణంగా రద్దు అయ్యాయి. ముచ్చటగా మూడోసారి కూడా శ్రీలంక మ్యాచ్‌కు వర్షం అడ్డుపడింది. ఒకవేళ ఆట సాధ్యం కాకుంటే లంక కొంప కొల్లేరు అయినట్టే. ఎందుకుంటే.. ఇప్పటికే రెండు పాయింట్లతో సెమీస్ రేసులో వెనకబడిన చమరి ఆటపట్టు బృందానికి ఇది మింగుడుపడని విషయమే. కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో శుక్రవారం దక్షిణాఫ్రికాతో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన చమరి ఆటపట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. లంక ఇన్నింగ్స్ 12 ఓవర్లు పూర్తి కాగానే వాన అందుకుంది. భారీగా చినుకులు పడడంతో అంపైర్లు ఆటను నిలిపివేశారు. అప్పటికీ లంక స్కోర్ 462. కవిశ దిల్హరి(6), హర్షిత సమరవిక్రమ(5)లు అజేయంగా క్రీజులో ఉన్నారు. 4:15 గంటలకు వాన తెరిపినివ్వడంతో ఇరుజట్ల ప్లేయర్లు హమ్మయ్య అనుకున్నారు. కానీ, మేఘాలు దట్టంగా కమ్ముకోవడంతో ఆట సాధ్యమయ్యే పరిస్థితులు కనిపించడం లేదు. ఈ మ్యాచ్ కూడా వర్షార్పణం అయితే.. లంక కంటే దురదృష్టమంమైన జట్టు ఇంకోటి ఉండదేమో.

## స్పోర్ట్స్

## ఆ ఇద్దరి సమక్షంలో గిల్ మరింత రాటుదేలుతాడు




ఇంటర్నెట్ డెస్క్: మరో రెండు రోజుల్లో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ మొదలుకానుంది. తొలిసారి వన్డే సారథ్యం చేపట్టిన గిల్ జట్టును ఎలా నడిపిస్తాడనేది ఆసక్తికరంగా మారింది. జట్టులో ఇద్దరు స్టార్లు ఉన్నారు. వారిలో ఒకరు విరాట్ కోహ్లీ కాగా.. మరొకరు ఇటీవలే కెప్టెన్సీ బాధ్యతలను కోల్పోయిన రోహిత్ శర్మ. వీరిద్దరితో కలిసి గిల్ జట్టును నడిపించాల్సి ఉంది. ఈ క్రమంలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సారథిగా గిల్ మెరుగ్గా మారడానికి ఇదొక చక్కటి వేదిక అని.. స్టార్ క్రికెటర్లు డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం తప్పకుండా కలిసొస్తుందని తెలిపాడు. ఆసీస్‌తో తొలి వన్డేకు ముందు నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అక్షర్ మాట్లాడాడు. "ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లా ఇప్పుడు ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ శుభమన్ గిల్‌కు సారథిగా నిరూపించుకొనేందుకు మంచి అవకాశం. తప్పకుండా గొప్పగా మారుతుందని భావిస్తున్నా. కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకొనేటప్పుడు అతడు ఎప్పుడూ ఒత్తిడికి గురికాలేదు. గిల్‌లో ఉన్న మంచి లక్షణమదే. ఇతరుల సారథ్యంలోనూ నేను ఆడా. ఇప్పుడు యువ క్రికెటర్లు వచ్చారు. ఇది పరివర్తన కాలం. సీనియర్లు, జూనియర్లతో కలిసి మేం ఆడుతున్నాం. మా అనుభవాలను కుర్రాళ్లతో పంచుకుంటున్నాం. ఐపీఎల్‌లో ఆడిన అనుభవం వారికి కలిసి వస్తోంది" అని అక్షర్ వ్యాఖ్యానించాడు.

అప్పుడు ధోనీ.. ఇప్పుడు గిల్

"డ్రెస్సింగ్ రూమ్‌లో రోహిత్, విరాట్ కోహ్లీ ఉండటం మాకు చాలా మేలు చేస్తుంది. మరీ ముఖ్యంగా కెప్టెన్‌గా గిల్ మరింత మెరుగవుతాడు. పరిస్థితులను ఎలా హ్యాండిల్ చేయాలో అవగాహన వస్తుంది. వారిద్దరి సూచనలు గిల్‌కు చాలా తోడ్పాటు అందిస్తాయి" అని అక్షర్ తెలిపాడు. ఎంఎస్ ధోనీ సారథిగా బాధ్యతలు చేపట్టినప్పుడు క్రికెట్ దిగ్గజాలు సచిన్ తెందూల్కర్, రాహుల్ ద్రవిడ్ జట్టులో ఉన్నారు. దాదాపు ఐదేళ్లపాటు ధోనీ నాయకత్వంలోనే ఆడారు. ఇప్పుడు గిల్ కూడా ఇద్దరు సీనియర్ క్రికెటర్లు టీమ్‌లో ఉన్నప్పుడే కెప్టెన్‌గా వచ్చాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.